అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

రాజన్న సిరిసిల్ల
జగిత్యాల



08 పేజీలు | శుక్రవారం 02 జూన్ 2023 | www.navatelangana.com

ప్రగతి ప్రస్థానం చాటేలా..

- 21 రోజులపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ
- ప్రతిరోజూ ఒక రంగం.. ఒక్కో ప్రభుత్వ శాఖల కార్యక్రమాలు
- ఉత్సవాల జయప్రదానికి తలమునలకలవుతున్న శాఖ అధికారులు, సిబ్బంది
- శకటాలు, ఇతర ప్రదర్శనలు, కళాకారుల ఆటాపాటలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ల నుంచి దిశానిర్దేశం
- కార్యక్రమ నిర్వహణ ఖర్చుపై కొన్ని శాఖల తర్జనభర్జన
- ప్రభుత్వం నుంచి వచ్చే వ్యయం సరిపోదనే వాదన

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

తొమ్మిదేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని యావత్ భారతావనికి తెలియజేస్తూ.. తొమ్మిదేళ్లలో కేసీఆర్ సర్కార్ చేసిన అభివద్ధిని ప్రజలకు మరోసారి గుర్తుచేస్తూ.. స్వరాష్ట్రం కోసం తెలంగాణ అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా.. అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్కారు నడుబిగించింది. అందులో భాగంగా ఆయా జిల్లాలవారీగా ప్రభుత్వ శాఖల ప్రగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రదర్శనలు, ఆటాపాటలతో తెలియజేయాలని కార్యక్రమాలనూ రూపొందించింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం మర్నాడు 3వ తేదీ నుంచి ఈనెల 21 వరకు రోజుకో శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆయా శాఖ మంత్రులతో సీఎం సమీక్షించగా... జిల్లాస్థాయిలో మంత్రులు, కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతోనూ సమీక్షించారు. కార్యక్రమాల రూపకల్పన చేశారు. అయితేఈ కార్యక్రమాల నిర్వహణకు

2లో..

ఎడ్యుకేషన్ హబ్‌గా.. రాజన్నసిరిసిల్ల

- మంత్రి కేటీఆర్ చొరవతో విద్యారంగానికి పెద్దపీట
- గంభీరావుపేటలో యూనివర్సిటీ తలపించేలా కేజీ టూ పీజీ విద్యాలయం
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు.. బోధన
- సర్కారుబడుల్లో ఆంగ్లమాధ్యమం బోధనతో తొమ్మిదేండ్లలో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- డిజిటల్ క్లాస్‌రూమ్‌లతో కార్పొరేట్‌ను తలపించేలా ప్రభుత్వ పాఠశాలలు
- మెడికల్, నర్సింగ్‌కాలేజీలు సహా ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు
- విప్లవాత్మక మార్పుతో టాప్‌గేర్‌లో అభివృద్ధిపరుగులు తీస్తున్న జిల్లా..



నవతెలంగాణ - సిరిసిల్ల

రాజన్నసిరిసిల్ల.. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా నిత్యం.. నేతన్నల ఆత్మహత్యల ప్రాంతంగా ముద్రపడింది. రాష్ట్రం ఏర్పడి ఈ తొమ్మిదేండ్లలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుని టాప్‌గేర్‌లో పరుగులు పెడుతున్న అభివృద్ధి రాజన్నసిరిసిల్ల జిల్లా ముఖచిత్రాన్నే మార్చింది. అందులోనూ విద్యారంగంలో కార్పొరేట్ హంగులు రూపుదిద్దుకుని పేద, మధ్యతరగతి పిల్లలకు ఉన్నత

2లో..

ప్రగతి ప్రస్థానం చాటేలా...

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన నిధుల విషయంలో పలు శాఖలు తర్జనభర్జన పడుతున్నాయి. సంబంధిత శాఖ రాష్ట్ర కేంద్రం నుంచి అరకొరగానే వ్యయం పంపించడంతో మిగిలిన ఖర్చు ఎలా అనే సందిగ్ధంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది ఆలోచనలో పడ్డారు.

21 రోజులపాటు సాగే ఉత్సవాల షెడ్యూల్ ఇదే...

జూన్ 2 : ఆయా జిల్లా కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ నిర్వహిస్తారు. దశాబ్ది ఉత్సవాల సందేశాలను మంత్రులు ప్రసంగిస్తారు.

జూన్ 3 : తెలంగాణ రైతు దినోత్సవం పేరుతో అన్ని రైతు వేదికల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో మండలాలవారీగా క్లస్టర్ అధికారులను నియమించారు. వారి ఆధ్వర్యంలో సాగు రంగంలో సాధించిన విజయాలను, ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాల విశిష్టతను తెలియజేసే ప్రదర్శనలు ఉంటాయి. అనంతరం రైతులతో కలిసి సామూహిక భోజనాలు ఉంటాయి.

జూన్ 4 : 'సురక్షా దినోత్సవం' పేరుతో పోలీసుశాఖ వారు శాంతిభద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రదర్శనలు ఇస్తారు. సమర్థవంతమైన సేవలందించే సిబ్బంది జిల్లాస్థాయిలో అవార్డులు అందిస్తారు.

జూన్ 5 : 'తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం' పేరుతో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రూపొందించారు. 24గంటల కరెంటు సహా పరిశ్రమలు, సాగు రంగానికి అందించిన కరెంటు సరఫరాతో సాధించిన విజయాలను ప్రదర్శించనున్నారు. ఇదేరోజు రామగుండంలో సింగరేణి సంబురాలు నిర్వహించనున్నారు.

జూన్ 6 : 'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం' పేరుతో పారిశ్రామిక వాడల్లో సభలు నిర్వహిస్తారు. ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తారు. ముఖ్యంగా రాజన్నసిరిసిల్ల జిల్లా పవర్‌లూమ్ పరిశ్రమ, రామగుండం కార్మికక్షేత్రంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జూన్ 7 : 'సాగునీటి దినోత్సవం' పేరుతో ఈ సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే సభల్లో మంత్రులు పాల్గొననున్నారు.

జూన్ 8 : 'ఊరూరా చెరువుల పండుగ' పేరుతో ప్రతి గ్రామంలో డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గోరేటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుమీద ఇతర కవులు రాసిన పాటలను వినిపిస్తారు. మత్స్య కారుల వలల ఊరేగింపునూ నిర్వహిస్తారు. చెరువు కట్టలపై సభలు నిర్వహించి అక్కడే ప్రజలతో కలిసి సామూహిక భోజనాలు చేస్తారు.

జూన్ 9 : 'తెలంగాణ సంక్షేమ సంబురాలు' పేరుతో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలు నిర్వహిస్తారు. తెలంగాణ సంక్షేమంలో సాధించిన విజయాలను, ఇతర రాష్ట్రాలకు, దేశానికి దిక్సూచిగా మారిన తీరును ప్రదర్శనల రూపంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 10 : 'తెలంగాణ సుపరిపాలన దినోత్సవం' పేరుతో నాలుగు జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగిన మేలును ఆటాపాటలతో ప్రదర్శిస్తారు.

జూన్ 11 : 'తెలంగాణ సాహిత్య దినోత్సవం' పేరుతో జిల్లా స్థాయిలో కవి సమ్మేళనాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం కరీంనగర్‌లో పెద్దఎత్తున సాహితీవేత్తలు హాజరయ్యేలా ఆహ్వానాలు పంపారు. తెలంగాణ అస్తిత్వం, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా జిల్లా స్థాయిలో కవితల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారు.

జూన్ 12 : 'తెలంగాణ రన్' పేరుతో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్‌ను పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

జూన్ 13 : 'తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం' పేరుతో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశంలో వివరిస్తారు. ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానిస్తారు.

జూన్ 14 : 'తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం' పేరుతో ఆరోగ్యరంగంలో అభివృద్ధి గురించిన సందేశాలను, వైద్య విధానాల ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధి గురించి వివరిస్తారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలను రూపొందించారు.

జూన్ 15 : 'తెలంగాణ పల్లె ప్రగతి' పేరుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు సాధించిన ప్రగతిని తెలిపే పలు కార్యక్రమాలుంటాయి. అవార్డు సాధించిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు, ఉత్తమ మండలాల ఎంపీపీలను సన్మానిస్తారు. ఇది ఆయా జిల్లా పంచాయతీ శాఖలు నిర్వహిస్తాయి.

జూన్ 16 : 'తెలంగాణ పట్టణ ప్రగతి' పేరుతో రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్ సహా ఉమ్మడి జిల్లాలోని 14 మున్సిపాలిటీల్లో సాధించిన ప్రగతిని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 17 : 'తెలంగాణ గిరిజన ఉత్సవం' పేరుతో కొత్తగా ఏర్పడిన గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరిస్తారు.

జూన్ 18 : 'తెలంగాణ మంచి నీళ్ల పండుగ' పేరుతో తాగునీటి రంగంలో మిషన్‌భగీరథ సాధించిన విజయాలను, ఇంటింటికీ నల్లాలు బిగించి ఉచితంగా నీరందిస్తున్న తీరును వివరిస్తారు.

జూన్ 19 : 'తెలంగాణ హరితోత్సవం' పేరుతో అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటుతారు. ఆయా జిల్లాల అటవీశాఖలకు ఈ బాధ్యత అప్పగించారు.

జూన్ 20 : 'తెలంగాణ విద్యాదినోత్సవం' పేరుతో విద్యా సంస్థల్లో సభలు నిర్వహిస్తారు. అదేరోజున సిద్ధమైన మనఊరు-మనబడి పాఠశాలలను ప్రారంభిస్తారు. పలు పాఠశాలల్లో గ్రంథాలయాలను, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభిస్తారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తారు.

జూన్ 21 : 'తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం' పేరుతో ప్రముఖ దేవాలయాలు, మసీదులు, చర్చీలు, ఇతర మత ప్రార్థనా మందిరాల్లో వివిధ కార్యక్రమాలు ఉంటాయి.

జూన్ 22 : 'అమరుల సంస్మరణ' పేరుతో గ్రామగ్రామాన, పట్టణాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా.. రాజన్నసిరిసిల్ల

మొదటిపేజీ తరువాయి

చదువులు అందుతున్నాయి. యూనివర్సిటీని తలపించే స్థాయిలో గంభీరావుపేటలో నిర్మించిన కేజీ టూ పీజీ భవనం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ఆంగ్లమాధ్యమ చదువులు, డిజిటల్‌క్లాస్‌రూమ్‌లతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తొమ్మిదేళ్లలో అనూహ్యంగా పెరిగాయి. ప్రత్యేకించి ఈ ప్రాంతం నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కే.తారకరామారావు మంత్రిగానూ పని చేస్తుండటంతో ఈప్రాంత అభివృద్ధిపై ఆయన చూపిన ప్రత్యేక చొరవ రాజన్నసిరిసిల్ల జిల్లా రూపురేఖలనే మార్చేసింది. అందులోనూ ఎడ్యుకేషన్ హబ్‌గా నిలిచింది.

కార్పొరేటు విద్యకు ఏ మాత్రం తగ్గకుండా విద్యా ప్రమాణాలు పాటిస్తూ 2014 నుండి మొదలైన విద్యా అభివృద్ధి ప్రస్థానం 2016 లో ఊపందుకుని, సీఎస్ఆర్ నిధులు, వివిధ స్వచ్ఛందసంస్థల తోడ్పాటు, మంత్రి కేటీఆర్ సహకారంతో ఇక్కడి విద్యా వ్యవస్థ ప్రగతి పథంలో దూసుకుపోతోంది. రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఇక్కడ 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలు, 7 తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, 3 సోషల్ వెల్ఫేర్ కళాశాలలు, ఒక ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలు కలిపి 21 ఉండేవి. ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ -4, టీఎస్ఆర్‌జేసీ -1, కేజీబీవీలు-4, టీఎమ్ఆర్‌జేసీ-2, ఎంజీపీటీబీసీ -2, టీడబ్ల్యూఆర్‌జేసీ -3, ఫైన్ ఆర్ట్‌కళాశాలు-2, నర్సింగ్ కాలేజీ-1, అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీ-1, జేఎన్‌టీయూ-1, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ-1 కలిపి 28 పాఠశాల, కళాశాలలు కొత్తగా ఏర్పడ్డాయి. 2014-15 విద్యా సంవత్సరానికి ముందు 84,471 విద్యార్థులకుగాను 48,363 (57.25 శాతం) ప్రభుత్వ పాఠశాలలో చదువితే ప్రయివేటులో 36,108 (42.75 శాతం) విద్యార్థులు అభ్యసించేవారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమ ప్రవేశం, కార్పొరేట్‌స్థాయి హంగులు తీసుకురావడంతో 75శాతం విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరారు. కేవలం 26శాతం మంది పిల్లలు మాత్రమే ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్నారు.

సర్కారు బడుల్లో డిజిటల్ ఎడ్యుకేషన్...


జిల్లాలోని మొత్తం 510 పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెడుతూ, ప్రాథమికపాఠశాలలతో పాటు 109 ఉన్నత పాఠశాలలలో డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టారు. తద్వారా విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్యను అందించడంతో వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమ బోధనపై ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలోనూ ఇక్కడి ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషిస్తున్నారు.

గంభీరావుపేటలో కేజీటు పీజీ విద్య...

గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన కేజీ టూ పీజీ పాఠశాల, కళాశాల భవన సముదాయం ఇప్పుడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. అత్యాధునిక సౌకర్యాలు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ఈ ఏడాది నుంచే బోధన ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హై స్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ సహా మొత్తం 3,500 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దు మూడు భాషల మాధ్యమాల్లో చదుకుంటున్నారు. సుమారు 8.5 కోట్ల నిధులతో నిర్మించిన ఈ కేజీ టూ పీజీ విద్యాలయం.. ఆదర్శంగా నిలుస్తోంది.









వైభవోపేతంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- జూన్ 2నుంచి 22వరకు జిల్లాలో కార్యక్రమాలు
- జిల్లా ప్రగతి ప్రస్థానాన్ని చాటేలా వేడుకలు ఏర్పాట్లు
- స్థానిక ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది ప్రగతితో పాటు తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని చాటేలా జిల్లాలో పండుగ వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే దశాబ్ది ఉత్సవాలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ నెల జూన్ 2నుంచి 22వరకు జిల్లాలో జరుగు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామల నుంచి జిల్లా స్థాయి వరకు.. ఏ రోజు ఏ కార్యక్రమం చేపట్టాలో నిర్దేశిస్తూ కార్యక్రమాలను సమన్వయం చేసుకునేలా అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులందరని సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్ల అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా పాలన కొనసాగిస్తూ, పదవ వసంతంలోకి అడుగిడుతున్న చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ రోజు నుంచి జూన్ 22 వరకు ప్రత పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్ట్‌లు, కళాకారులు, ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.

ప్రజల వద్దకు చేరిన పాలన

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, అంతేకాకుండా కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజల వద్దకు పరిపాలన చేరింది. దీంతో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు వారికి అందుబాటులో ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త కలెక్టర్ల నిర్మాణం చేపట్టింది. జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసింది. జిల్లాను ఆధ్యాత్మికంగా, పర్యటకంగా అభివృద్ధి చెందాలని కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసింది. ఎన్నో ఆకాంక్షల మీద రాష్ట్రం ఏర్పడింది. అందుకే ప్రభుత్వ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం. జూన్2 సందర్భంగా జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాతో నవతెలంగాణ ముఖాముఖీ..

నవతెలంగాణ- జగిత్యాల

- కొత్త జిల్లా ఏర్పాటు, కలెక్టరేట్ నిర్మాణం
- జిల్లాకు మెడికల్ కాలేజీ
- కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.100కోట్లు
- దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం
- జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



దశాబ్ది ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారు?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం ప్రతిరోజు ఒక శాఖకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే జూన్ 2 నుంచి 22 వరకు చేపట్టే కార్యక్రమాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జరీ చేయడం జరిగింది.

తెలంగాణ వచ్చిన తరువాత జిల్లాలో జరిగిన అభివృద్ధి ఎమిటీ?

తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత జగిత్యాల బహుగోళికంగా మారింది. రాష్ట్ర 2016లో కొత్త జగిత్యాలను జిల్లా ఏర్పాటు చేసింది. దీంతో ప్రజల వద్దకు పాలన సౌలభ్యం చేరుకుంది. అంతేకుండా కొత్త జిల్లాలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. జిల్లాలకు మెడికల్ కళాశాల కూడా మంజూరైంది. జిల్లాలో ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెటింది.

దశాబ్ది ఉత్సవాల సందర్బంగా ఏమైనా పథకాలు ప్రారంభిస్తారా?

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభమౌతుంది. ఇంకా ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేయలేదు. అంతే కాకుండా ప్రభుత్వ సబ్ కమిటీ నిర్ణయం మేరకు వెనుకబడిన బీసీ కులస్తులకు లక్ష పంపిణీ పథకం కూడా అమల్లోకి వచ్చే అవకాశ ఉంది.

ఏమైనా అవార్డులు ప్రదానం చేస్తున్నారా?

కేటగిరిల వారిగా అవార్డుల ప్రదానం జరుగుతుంది. ఏ రోజుకు ఆ రోజు శాఖల వారీగా అవార్డులను ప్రదానం చేస్తారు. ఇప్పటికే దీనికి సంబంధించి ఆయా శాఖలను ఆదేశాలు జారీ చేశాం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవార్డుల ప్రదానం ఉంటుంది.

సంక్షేమ పథకాలు అందరికీ వర్తిస్తున్నాయా?

జిల్లాలో ఇప్పటికే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పుడు టెక్నికల్‌గా ఏదైనా సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం వారి స్థాయిలో ఎప్పటికప్పుడు కృషి చేస్తుంది.

జిల్లా ప్రజలకు మీ సందేశం

2014కు ముందు నుంచి అధికారిగా పని చేస్తున్నాను. అధికారిగా పలు ప్రాంతాల్లో పని చేశాను. ప్రజల కష్ట నష్టాలను దగ్గర నుండి చూడడం జరిగింది. చిన్న చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన పరిపాలన అందుతుంది. గతంలో కంటే ప్రస్తుతం ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు తమ వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తాం.

ప్రశాంత వాతావరణంలో ..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..

- జూన్ 4న సురక్ష దినోత్సవం.. పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు..
- ఎలాంటి ఘటనలు జరగకుండా భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి..
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ – సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జరిపేందుకు పోలీస్‌శాఖ చేయాల్సిన భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2నుంచి 22వరకు మూడు వారాలపాటు జరగనున్న తరుణంలో గురువారం జిల్లా ఎస్పీ నవతెలంగాణతో ఉత్సవాల నిర్వహణపై ముచ్చటించారు.



జిల్లాలో దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జిల్లా కేంద్రంతో పాటు, ప్రతి మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించే విధంగా వాటిని విజయవంతం చేయడానికి భద్రతపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్లకు, ఎస్ఐలకు సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశాం. ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. ఉత్సవాలు మంచి వాతావరణంలో విజయవంతం అవుతాయి.

పోలీస్‌శాఖ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు..?

జూన్ 4న సురక్ష దినోత్సవం.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వ విధానాన్ని, సువర్ధవంతమైన సేవలను వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆదివారం ఉదయం పోలీస్ బ్యాండ్, పోలీస్ అధికారులతో సిరిసిల్ల టౌన్‌లో జిల్లాలోని పెట్రోలింగ్ కార్స్, బ్లూ కోల్ట్స్ వెహికల్స్‌తో ర్యాలీ నిర్వహిస్తున్నాం.

పోలీస్‌శాఖ సేవలను ప్రజలకు ఎలా తెలియజేస్తారు..?

పోలీస్ శాఖలో జరిగిన సంస్కరణలు, విశిష్టతను సభల ద్వారా, కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నాం. పోలీస్‌శాఖ సాధించిన ఘనతలను విజయాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలు ప్రతి మండలంలో చేపట్టేందుకు మండల పోలీస్ అధికా రులకు ఆదేశాలు జారీ చేశాం. ప్రస్తుతం పోలీసులు వాడుతున్న అధునాతన సాంకేతిక అంశాలు, అధునాతన ఆయుధాలు, పోలీస్ జాగిలాలు, వివిధ నైపుణ్యాల గురించి సిరిసిల్ల మినీ స్టేడియంలో ప్రదర్శన చేపడుతున్నాం.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2కే రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అందరూ పాల్గొనాలి. క్రీడల యువజన సర్వీసుల శాఖ సమన్వయంతో 2కె రన్ ఉదయం 6 గంటలకు రన్ ప్రారంభం అవుతుంది. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 19న హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 10 వేల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు..?

వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావడానికి చాలామంది దూర ప్రయాణానికి ఇబ్బంది పడుతుంటారనే ఉద్దేశంతో ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇప్పటికే ఎల్లారెడ్డిపేట, వేములవాడ సర్కిల్ పరిధిలో ఠాణా దివస్ కార్యక్రమాలు నిర్వహించగా ప్రజల నుండి మంచి స్పందన లభించింది. వచ్చిన ఫిర్యాదుల్లో 20కేసులు నమోదు చేసి పరిష్కారానికి కృషి చేస్తున్నాం.

'షీ'టీంలు ఎలా పనిచేస్తున్నాయి? వాటి ఫలితాలు ఎలా ఉన్నాయి..?

మహిళలు విద్యార్థులు యువతుల భద్రత కోసం షీ'టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. షీ'టీమ్ల ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. కొంతకాలంగా పట్టణ కేంద్రాల్లో 'షీ'టీం సేవలు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాం. ఇప్పుడు గ్రామస్థాయిలో 'షీ'టీం కార్యక్రమాలపై అవగాహన కల్పి స్తున్నాం. ఒక్కో రోజు ఒక్కో గ్రామంలో 'షీ'టీంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు షీ'టీంకు సంబంధించి 30ఫిర్యాదులు వచ్చాయి.

సైబర్ నేరాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడం వల్లే వాటిని అరికట్టగలం. ఎప్పుడైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930నెంబర్ సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్‌కు కాల్ చేయాలని, తద్వారా నష్టపోయిన సొమ్మును రికవరీ చేసే అవకాశం ఉంటుందని మీడియా, సోషల్ మీడియా ద్వారా చైతన్య తీసుకువస్తున్నాం.

జిల్లాలో గంజాయిని అరికట్టడానికి మీరు తీసుకుంటున్న చర్యలు..?

గంజాయి క్రయవిక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. వీటిపై సీసీఎస్ పోలీసు బృందం ప్రతినిత్యం నిఘా వేస్తున్నది. గంజాయి విక్రయదారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నాము, విక్రయదారులే కాకుండా కొనుగోలుదారులు, వినియోగదారులు, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో గంజాయి డిమాండ్‌ను తగ్గించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. తద్వారా గంజాయిని రూపుమాపడం సులువవుతుంది.

పోలీస్ సిబ్బంది కోసం ఎమైనా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నారా..?

ప్రతినిత్యం ఉద్యోగ రిత్యా ఒత్తిడికి లోనై ఉండే పోలీసు ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు క్రీడా పోటీలు తరచూ నిర్వహిస్తున్నాం. తద్వారా పోలీస్ క్రీడాకారులకు కొంత మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉద్యోగంలో కూడా ఉత్సాహంగా విధులు నిర్వహిస్తారు. అంతే కాకుండా సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు యోగా శిక్షణ శిబిరాలు ఎర్పాటు నిర్వహించాం.









బీఆర్ఎస్ పార్టీతోనే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం : ఊరడి ప్రవీణ్, అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ అర్బన్ మండలం



ఎంతో మంది నిర్వాసితుల త్యాగాల పునాదుల మీద నిర్మించబడినదే నేడు మన ముందు కనిపిస్తున్న శ్రీ రాజరాజేశ్వర(మిడ్ మానేర్) జలాశయం. తాము సర్వం కోల్పోయినా పర్వాలేదు కానీ మా వల్ల ఎంతో మందికి లాభం చేకూరుతుందని వారి సర్వస్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలు. అలాంటి వారి సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం వందకు వంద శాతం కట్టుబడి ఉంది. మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రారంభించింది వేరే పార్టీ అయినప్పటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వారికి సాధ్యమైనంత వరకు అండగా నిలిచాం. రాబోయే రోజుల్లోనూ వారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తాం. వాస్తవానికి ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కారమయ్యాయి. ఇక మిగిలి ఉన్న వాటిలో ముఖ్యంగా యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పెండింగ్ సమస్యలను పరిష్కారించడం వంటి వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతాం. ఏది ఏమైనా ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారించడమనేది మాత్రం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యం అనేది సుస్పష్టం.







వరి సాగులో టాప్

- తొమ్మిదేండ్లలో అనూహ్యంగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం
- ఏడాదిలో రెండుసీజన్లలో 6లక్షల ఎకరాల్లో సాగవుతున్న వైనం
- రెండేండ్లుగా వస్తున్న 12లక్షల మెట్రిక్‌టన్నుల మేర దిగుబడి
- రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లతో పోల్చితే రెట్టింపుఅయిన వ్యవసాయం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో కరీంనగర్ జిల్లాలో సాగుకు అవసమైన నీరందక మొత్తం విస్తీర్ణంలో 60శాతం పత్తి పంట పండేది. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎల్ఎమ్‌డి సహా ఇతర రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ జలకళనే సంతరించుకున్నాయి. ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఏకంగా ఏడాదికి రెండు సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో సాగైన పంటల విస్తీర్ణం ఏకంగా 6.5లక్షల ఎకరాలకు విస్తరించింది. అందులోనూ పత్తిని వెనకునెట్టి వరి విస్తీర్ణం కూడా అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి కలిపి 2014లో 3లక్షల ఎకరాల్లో వరి సాగైతే.. ఏయేటికాయేడు పెరుగుతూ ఏకంగా ఏడాది మొత్తంలో 5.5లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రెండు సీజన్లు కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల దిగుబడిని సాధిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో సాగు పరిస్థితులపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనిమిది...

2014లో తెలంగాణ ఏర్పడటం.. ఉద్యమపార్టీ కొలువు దీరడం.. తొమ్మిదేండ్లుగా పాలనసాగించడం నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులే సాధించిందని ఏయేటికాయేడు సాగైన పంటలు, పెరిగిన సాగు విస్తీర్ణమే చెబుతోంది. 2014లో వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే 2018 నుంచి అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. 4.5లక్షల ఎకరాల నుంచి పెరుగుతూ ఏకంగా 2022-23వరకు 6.5లక్షల ఎకరాలకు పంట విస్తీర్ణం చేరింది. అందులోనూ 2014 వానాకాలం సీజన్‌లో మొత్తం 2.7లక్షల ఎకరాల్లో ఆయా పంటలు పండిస్తే పత్తి విస్తీర్ణమే 1.57లక్షల ఎకరాల్లో సాగు అయ్యేది. ఇప్పుడు పుష్కలంగా సాగునీరు అందుబాటులోకి రావడంతో 2022-23 నాటికి పత్తి సాగు విస్తీర్ణం 40వేల ఎకరాలకే పరిమితం అయింది. ఇలా పెద్దఎత్తున వరి సాగు విస్తీర్ణంతోపాటే దిగుబడి అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 2014లో 6లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తే...ఇప్పుడు ఏకంగా 12లక్షల మెట్రిక్‌టన్నులకు చేరడం గమనార్హం.

రైతుబంధు.. రైతుబీమాతో అన్నదాతలకు లబ్ధి...

రైతుబంధు, రైతుబీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం 2018 నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో 2018 లో 1.30లక్షల మందికి రైతుబంధు నిధులు జమ చేయగా వారి సంఖ్య 2022 వానాకాలం నాటికి 1.80లక్షల మందికి చేరింది. మొత్తంగా ప్రతియేటా జిల్లా రైతాంగానికి రూ.174.93కోట్లు రైతుబంధు కింద ప్రతి వానాకాలం, యాసంగి సీజన్ల చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తోంది. రైతుబీమాతోనూ ప్రతియేటా అకాల మరణం పొందే 300మందికిపైగా రైతుల కుటుంబాలకు ప్రభుత్వం బీమాతో అండగా నిలుస్తోంది. ఒక్కో రైతు కుటుంబానికి రూ.5లక్షల చొప్పున బీమాను చెల్లిస్తూ వస్తోంది. ఇలా 2018 నుంచి ఇప్పటివరకు మరణించిన 2377 మంది రైతుల కుటుంబాలకు రూ.118.85కోట్లు రైతుబీమా కింద ఇచ్చి ఆదుకుంది. మొత్తంగా ఈ తొమ్మిదేండ్ల కాలంలో రైతుబీమా, రైతుబంధు పథకాలు సహా సాగురంగానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తేవడంతో పెనుమార్పులే ఏర్పడ్డాయి. ఒకప్పుడు సాగు వద్దని కాడి వదిలేసిన రైతాంగం ఇప్పుడు ఈ రంగంలోనే ఉంటూ ఏటా వరి దిగుబడిలో రాష్ట్రంలోనే టాప్‌లో నిలుస్తోంది.







అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం : వెంగళ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో అణచివేతకు, ఎన్నో అవమానాలకు గురైన తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎంతో ఊరటనిచ్చింది. ఎంతోమంది అమరుల త్యాగాలు, మరెంతో మంది పోరటాల ఫలితమే నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. అలా సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకువెళ్తుందటే అది కేవలం సీఎం కెసిఆర్ కృషి ఫలితామే. అనాడు నీళ్లు, నిధులు, నియామాకాలే ప్రధాన ఎజెండాగా పోరాడిన తెలంగాణ ప్రజానీకానికి నేడు సీఎం కెసిఆర్ నాయకత్వంలో అవి కళ్ల ముందు అవిష్కృతం కావడం శుభ పరిణామం. ఈనాడు కళ్లముందు కనిపిస్తూ, కనువిందు చేస్తున్న, సస్యశ్యామలమైన, సువిశాలమైన తెలంగాణ రాష్ట్రం అనేది అనాటి అమరవీరుల త్యాగాల ఫలితాలే అనడంలో ఏలాంటి సందేహం లేదు. అలాంటి అమరవీరుల కుటుంబాలకు ఎంత చేసినా, ఏమిచ్చిన తక్కువే. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివనేది జగమేరిగిన సత్యం.












పెరిగిన సహకార సంఘాల ప్రాముఖ్యత

• జగిత్యాల సహకార సంఘం అధికారి రామానుజాచార్య



నవతెలంగాణ- జగిత్యాలటౌన్

తెలంగాణ రాకముందే సహకార సంఘాలకు ప్రాధాన్యత ఉండేది కాదు. రాష్ట్ర ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ప్రాముఖ్యతను పెంచింది. సహకారం సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో కొత్త కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. రైతులకు పెట్టుబడి కోసం సహకారం సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం, విత్తనాలు పంపిణీ చేయడం, రైతులకు ఇబ్బందులు లేకుండా పండించిన ధాన్యం కొనుగోలు చేయడం ఇలా సహకార సంఘాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంత మంది రైతులు సభ్యులుగా ఉన్నారు.?

రాష్ట్ర ఏర్పడక ముందు 76200 రైతులు సభ్యులుగా ఉండగా ప్రస్తుతం 85824 మంది సభ్యులుగా నమోదు చేసుకున్నారు.

సహకార సంఘాల ద్వారా రుణాలు ఎలా మంజూరు చేస్తున్నారు?

రైతులకు పెట్టుబడి కోసం సహకార సంఘాల ద్వారా స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తున్నారు. 2014లో రూ.12227.03 లక్షలు కాగా 2023లో 27675.2 లక్షలు, దీర్ఘకాలిక రుణాలు 2014లో 2391.06 లక్షలు కాగా, 2023లో 14906.05 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా బంగారు రుణాలు 2014లో రూ.609.36 లక్షలు, 2023లో 2502.68 లక్షలు మంజూరు మంజూరు చేయడం జరిగింది.

రైతులకు విత్తనాలు, ఎరువులు ఎలా అందిస్తున్నారు?

బహిరంగ మార్కెట్‌లో నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని సహకార సంఘాల ద్వారా వారిని నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. సాగు విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో విత్తనాల అవసరం కూడా పెరిగింది. 20014లో 918.03 మెట్రిక్ టన్నులు, 2023లో 22243.415 మెట్రిక్ టన్నులు. ఎరువుల విక్రయాలు 20014లో 23254.53 మెట్రిక్ టన్నులు, 2023 లో 48572. 242 మెట్రిక్ టన్నులు విక్రయాలు జరిగాయి.

సంఘాల ద్వారా ఎంత మేర ధాన్యం సేకరించారు.?

జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో పాటు ధాన్యం దిగుబడి కూడా పెరిగింది. వరి 2013లో 209955.69 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా అది 2023లో 8062 54.75 మెట్రిక్ టన్నులకు పెరిగింది. మొక్క జొన్న 2013లో 2008.35 మెట్రిక్ టన్ను లు, 2023లో 9061.4 మెట్రిక్ టన్నులు సహకార సంఘాల ద్వారా ధాన్యం సేకరించడం జరిగింది.

ఎన్ని గోదాములు, ఇంధనం ఎన్ని ఉన్నాయి?

రైతుల నుంచి సేకరించిన ధాన్యం నిల్వ ఉండాలని సంఘాల సంఘాల ఆధ్వర్యంలో గోదాములు నిర్మించడం జరిగింది. 2013లో 62 గోదాములు ఉండగా 2023లో 117కు వాటి సంఖ్య పెరిగింది. ఇంధనం, శుద్ధ జలములకు సంబంధించి 2013లో రూ. 86.74 లక్షలు కాగా 2023 లో 879.19 లక్షలకు పెరిగింది.

పెరిగిన ధాన్యం దిగుబడి

సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రజనీకాంత్



తెలంగాణ ఏర్పడిన తరువాత జగిత్యాల జిల్లాలో ఎక్కువ మొత్తంలో రైతులు వరి సాగు చేస్తున్నారు. దీంతో గతం కంటే ఎక్కు మొత్తంలో పంట దిగుబడి వచ్చింది. రైతులు పడించిన ధాన్యాన్ని సహకారం సంఘాలు, ఐకేపీ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నాం. ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెబుతున్న సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రజనీకాంత్‌తో నవతెలంగాణ ముఖముఖీ...

జిల్లాలో ఎన్ని బాయిల్డ్, ఇతర రైస్ మిల్లులు ఉన్నాయి?

2014లో 10 బాయిల్డ్, 70 రారైస్ మిల్లు ఉండగా, అవి 2023లో 28 బాయిల్డ్, 80 రారైస్ మిల్లు ఉన్నాయి.

జిల్లాలో ధాన్యం ఎలా సేకరిస్తున్నారు.?

గతం కంటే జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో ధాన్యం దిగుబడి కూడా పెరిగింది. 2014లో రెండు పంటలు కలుపుకొని 4.69 లక్షలు కాగా 2023లో 8.57 లక్షలు ధాన్యం సేకరిచడం జరిగింది. అంతే 100 శాతం ధాన్యం సేకరించాం.

సివిల్ సప్లై ఆధ్వర్యంలో ఎన్ని పెట్రోల్ బంకులు ఉన్నాయి?

వాహనదారులకు నాణ్యమైన ఇంధనం అందించాలనే ఉద్దేశ్యంతో పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్నారు. 2014లో 56 బంకులు ఉండా, 2023లో 106 పెట్రోల్ బంకులు పని చేస్తున్నాయి.

జిల్లాలో ఎన్ని రేషన్ షాపులు, కార్డులు, అంత్యోదయ కార్డులు ఉన్నాయి?

తెలంగాణ రాకముందే జగిత్యాల జిల్లాలో 2014 వరకు 585 రేషన్ షాపులు ఉండగా 2023లో 592 రేషన్ షాపులు, రేషన్ కార్డులు, 2014లో 284561 కాగా 2023లో 307606 కార్డులు ఉన్నాయి. అంత్యోదయ కార్డులు 2014లో 1310 కాగా 2023లో 14466 ఉన్నాయి.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తాం

తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలు గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు మండల పంచాయతీ అధికారి తండా జగదీష్ తెలిపారు. ఈనెల 2 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణంతో ప్రత్యేక ఇంటర్వ్యూ.

మల్లాపూర్ ఎంపీవో తండా జగదీశ్



నవతెలంగాణ-మల్లాపూర్:

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఎలా కొనసాగుతున్నాయి.?

గ్రామ గ్రామాన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. గ్రామాలలో ఉచితంగా జాతీయ జెండాలను పంపిణీ చేపడుతున్నాం. ప్రతి ఇంటికి కరపత్రాలను అందజేశాం.

మండలంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు ఎన్ని?

మండలంలో మొత్తం జాబ్ కార్డులు 12వేల 316 జాబ్ కార్డులు ఉన్నాయి. అందులో శాశ్వత శ్రమ శక్తి సంఘాలు 250, తాత్కాలిక శ్రమశక్తి సంఘాలు 240, వికలాంగుల శ్రమశక్తి సంఘాలు 16 ఉన్నాయి.

2023-24లో కల్పించిన పని దినాలు ఎన్ని?

2022-23 ఆర్థిక సంవత్సరానికి కల్పించిన పని దినాలు 101496 పని దినాలు కల్పించాం. కుటుంబానికి సగటున 24 పనిదినాలు కల్పించాం. 50 కుటుంబాలు వందరోజుల పని దినాలను పూర్తి చేసింది.

హరితహారం కింద తీసిన గుంతలు ఎన్ని?

2023- 24 తెలంగాణకు హరితహారం కింద, గ్రామంలో ఒక లక్ష గుంతలు తీసారు. హోం స్టిడ్ కింద మొక్కలను పంపిణీ చేపట్టారు.

మండలంలో పల్లె ప్రకృతి వనాలు ఎన్ని?

మల్లాపూర్ మండలంలో 23 గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనాలు పూర్తయినవి. మినీ పల్లె ప్రకృతి వనం గుండంపల్లి మొగిలిపేట గ్రామంలో పూర్తయినవి. బృహత్ పల్లె ప్రకృతి వనం మల్లాపూర్‌లో పూర్తయింది.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు గుర్తించినవి ఎన్ని?

మండలంలో తెలంగాణ క్రీడాపాంగనాలు గుర్తించాం. 23 గ్రామపంచాయతీలలో క్రీడాకాంగణా లు పూర్తి చేశాం.

గ్రామాలలో పల్లె ప్రకతి వనాలు వైకుంఠధామాలు పూర్తయి?

గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, కంపోస్టు షెడ్లు, నర్సరీలు పూర్తి చేసాం.

గ్రామాలలో క్రీడా ప్రాంగణాల వద్ద వ్యాయాం, అట పరికరాలు ఏర్పాటు చేశారా.?

ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల వద్ద వ్యాయామం చేసుకునేందుకు ఆటలాడుకునేందుకు పరికరాలను ఏర్పాటు చేశాం. ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తున్నాం.

మండలంలో ప్రజలకు ఇస్తున్న పింఛన్లు ఎన్ని

మండల వ్యాప్తంగా 12,000851 పింఛన్లను అందజేస్తున్న ప్రతినెల వారి ఖాతాలో చేస్తున్నాం.

ధరణితో పోర్టల్‌తో సమస్యల పరిష్కారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక అధికారిగా ప్రతీ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు వద్దకు పాలన చేరింది. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. కొత్త తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయి.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ-మల్లాపూర్

మల్లాపూర్ తహసీల్దార్ తోట రవీందర్



వీఆర్వోలు లేక పోవడంతో గ్రామాలలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.?

వీఆర్వోలు లేకపోవడంతో గ్రామంలో ఏమి జరుగుతుందో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంక్షేమ పథకాలను ప్రజలకు చేర వేసేందుకు వీఆర్వోలు కృషి చేసేవారు.

ధరణి రిజిస్ట్రేషన్ ఎలా కొనసాగుతుంది.?

ధరణి రిజిస్ట్రేషన్లు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 5554 రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకోగా, 5514 రిజిస్ట్రేషన్ చేశాం. మిగతా 40 కోర్టు కేసులు ఇతర సమస్యలతో పెండింగ్‌లో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అయిన ప్రతి ఒక్కరికి నూతన పట్టా పాస్‌బుక్ వచ్చింది.

మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి?

మండలంలో 37 రేషన్ షాపులు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 16 వేల 848 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతినెల వారి కోట ఆధారంగా బియ్యాన్ని పంపిణీ రేషన్ డీలర్లు చేపడుతున్నారు.

అకాల వర్షాలకు ఎన్ని ఇండ్లు కూలిపోయాయి?

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండల వ్యాప్తంగా 92 మంది ఇల్లు కూలిపోగా, వారికి ప్రభుత్వం నుండి మంజూరు అయిన నగదు అందజేశాం. అకాల వర్షాలకు గోదావరి పరివాహక ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఆయా గ్రామాలలో పల్లెనిద్ర చేపట్టం.

ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు అనుమతిస్తున్నారా?

మండలంలోని వివిరావుపేట గ్రామం ఇసుక రీచ్ నుంచి డీడీలు కట్టిన వారికి అనుమతి ఇస్తున్నాం. ఈ సంవత్సరం అకాడమీక్ 1017 డీడీలకు అనుమతి ఇచ్చాం. ఇయర్లో డీడీలు కట్టకుండా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యవేక్షిస్తున్నాం.

నూతన రేషన్ కార్డులను ఏమైనా మంజూరు చేశారా?

ఇప్పటివరకు నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రతి అనుమతి వచ్చిన తరువాత అందరికీ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయి.

వ్యవసాయరంగం ఎంతో అభివృద్ధి

ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తరువాత వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెందింది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణతో వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా వస్తుంది. దీంతో రైతులు వరి, మొక్కజొన్న పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రైతులు వేదిక నిర్మాణం చేపట్టి, రైతులకు నూతన పద్ధతులపై అవగాహన కల్పిస్తుంది. ప్రమాదవశాత్తు మరణించిన రైతులకు రైతుబీమా ద్వారా వారి కుటుంబానికి రూ.5లక్షలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని చెబుతున్న జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారి సురేష్‌తో నవతెలంగాణ ముఖముఖీ..

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎలా ఉండేది?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జగిత్యాల జిల్లా పరిధిలో 281210 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. చాలా వరకు కాలువలు, బావుల ద్వారానే పంటలు పండేవి. అందులో వరి 118020 ఎకరాల్లో, పత్తి 28683 ఎకరాల్లో, మొక్కజొన్న 67490 ఎకరాల్లో, సోయా చిక్కుడు 22270 ఎకరాల్లో, కంది 3258 ఎకరాల్లో, పెసర 3408 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసేవారు.

రాష్ట్ర ఏర్పాటు తరువాత పరిస్థితులు ఎలా ?



తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది. అలాగే మిషన్ కాకతీయ ద్వారా చెరువు పునరుద్దరణ జరిగింది. దీంతో బీడు భూములు కూడా సాగులోకి తెచ్చారు. పుస్కలంగా సాగునీరు ఉండడంతో వరి ఎక్కువ మొత్తం సాగు చేస్తున్నారు. గతం కంటే జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగింది.

జిల్లాలో వరి విస్తీర్ణం గురించి తెలపండి.?

జగిత్యాల జిల్లాలో వరి విస్తీర్ణం మూడు రేట్లు పెరిగింది. ప్రస్తుతం జిల్లాలో 248398 మంది రైతులు 429053 విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తున్నారు. అందులో 184709 మంది రైతులు 301820 విస్తీర్ణంలో వరి పంటను పండిస్తున్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 281210 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేసేవారు అందులో వరి 118020 ఎకరాల్లో మాత్రమే సాగు చేసేవారు. 2014లో 315718 మొత్తం విస్తీర్ణంలో 102881 వరి విస్తీర్ణం కాగా 250914 మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయ్యేది.

జిల్లాలో క్లస్టర్ల ఏర్పాటుకు సంబంధించి.?

ఉమ్మడి రాష్ట్రంలో మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మాత్రమే ఉండేవారు. కానీ

జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారి సురేష్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి, రైతులందరికీ సేవలు అందుబాటులో ఉండేలాగా ఒక్కో క్లస్టర్‌కి ఒక వ్యవసాయ విస్తీర్ణ అధికారిని ప్రభుత్వం నియమించింది.

రైతు వేదికలకు సంబంధించిన వివరాలు ఏంటీ?

వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం, నూతన పద్ధతులను రైతులకు తెలియజేయడానికి అన్ని మండలాలలో ప్రతి క్లస్టర్‌లో రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించింది. వాటి ద్వారా ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టే పథకాలను, సాగుకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ప్రతీ రైతు వేదికకు రూ.22 లక్షలు ఖర్చు చేసి నిర్మించడం జరిగింది. నియోజకవర్గాల వారీగా జగిత్యాలలో 15, చొప్పదండిలో 8, ధర్మపురిలో 20, కోరుట్ల 18, వేము లవాడ 10 రైతు వేదికలు ఉన్నాయి.

రైతుబంధు అమలు తీరు?

2018లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా రాష్ట్రంలో వ్యవసాయం పండగల మారింది. కూలీల వలసలు ఆగిపోగా ఇతర వత్తుల వారు వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. 2018 నుంచి 2022 వరకు 10 విడుదలలో అనగా ప్రతి సంవత్సరం రెండు సీజన్‌లో కలిపి 217647 మంది రైతులకు రూ1868.81 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

రైతుబీమా ఎలా అమలు చేస్తున్నారు.?

ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఎటువంటి పెట్టుబడి సాయం అందకపోగా, ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటంబాలను భరోసా లేకపోయ్యేది. 2018లో రైతుబీమా ప్రారంభించి 2022 వరకు 123571 మంది రైతులకు ప్రభుత్వం ప్రీమియం రూ.176.39 కోట్లు బాధిత కుటుంబాలకు చెల్లించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి 59 ఏండ్లు ఉన్న రైతులందరికీ బీమా వరిస్తుంది. ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో మొత్తం 3152 రైతులు మరణించగా రూ.157.6 కోట్లు రైతుల నామినే ఖాతాలో జమ చేయడం జరిగింది.

ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారు.?

రైతులు పెట్టుబడి కోసం తీసుకున్న పంట రుణాలు రెండు విడతలలో మాఫీ చేయడం జరిగింది. 2016 సంవత్సరం వరకు రుణం పొందిన రైతులు, 2000 సంవత్సరం వరకు రుణం పొందిన రైతులకు మాఫీచేయడం జరిగింది. 2016లో 99370 మంది రైతులకు రూ.383.38 కోట్లు, 2018లో 23223 మంది రైతులకు 49.56 కోట్లు రుణమాఫీ చేయడం జరిగింది.

వ్యవసాయ యాంత్రికరణ సంబంధించి వివరాలు?

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా జగిత్యాలలో రూ.25.74 కోట్లు నిధుల ద్వారా 601 ట్రాక్టర్లు, 14 హార్వెస్టర్స్, 20171 ఇతర పనిముట్లు పంపిణీ చేశాం.

అకాల వర్షంతో జరిగిన పంట నష్టం ఎంత?

16 మార్చి 2023 నుంచి 2 మార్చి 2023 తేదీ వరకు కురిసిన అకాల వర్షాలు వడగళ్ళు వలన 532.36 ఎకరాల్లో 380 మంది రైతులకు పంట నష్ట పరిహారం ద్వారా రూ.53 లక్షలు మంజూరు చేయడం జరిగింది. రెండో విడతలో 22 మార్చి 2023 నుంచి 25 మార్చి 2023 వరకు కురిసిన అకాల వర్షాల వలన జిల్లాలో 38081.24 ఎకరాల్లో వరి 11781, మామిడి 25877, మక్క 112, నువ్వు 309 ఎకరముల పంటలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. ఎకరానికి రూ.10000 చొప్పున 38.08 కోట్లు పంట నష్టం అంచనా చేయడం జరిగింది.

రైతులకు ఇచ్చే సూచనలు?

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా భూములు దున్నుకోవాలి. వ్యవసాయాధి .కారులు ఇచ్చే సూచనల మేరకు ఆరుతడి. వాణిజ్య పంటలు సాగు చేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుంది.

రిజర్వేషన్ల పెంపు ఆదివాసిల ఆత్మగౌరవ ప్రతీక...

నిమ్మశెట్టి విజయ్, 3వ వార్డు కౌన్సిలర్, వేములవాడ.



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తర్వాత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్నది. దేశంలోనే ఎక్కడి లేని విధంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ల పెంపు అనేది సీఎం కెసిఆర్ తీసుకున్న సాహెూసోపేత నిర్ణయం. ఈ క్రమంలో ఎస్టీలకు 12శాతం, ఎస్సీ, మైనార్టీలకు 18శాతం రిజర్వేషన్ పెంపు అనేది ఆయా వర్గాల ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలవనుంది. ఈ రిజర్వేషన్ల పెంపు అనేది ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల సాధనకు ఎంతో ఉపయోగకరం. సమాజంలో వెనకబడిన వారిగా మిగిలిపోయిన ఆదివాసీలు అన్నింట్లో సమాన ఆవకాశాలు పొందుతూ, వారు అన్ని రంగాల్లో రాణించేందుకు ఈ రిజర్వేషన్ల పెంపు అనేది ఎంతో ఉపయోగకరం.

అణగారిన వర్గాలకు ఆర్థిక చేయూతనిచ్చేదే దళిత బంధు ..

- సిరిగిరి రాంచందర్, 10వ వార్డు కౌన్సిలర్, వేములవాడ



దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో, సీఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రాష్ట్రంలోని అణగారిన వర్గాల ప్రజలకు అర్థిక చేయూతను ఇస్తున్నది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని అర్హులైన వారిని గుర్తించి, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నేరుగా వారి ఖాతాలోనే రూ.10లక్షలు జమ చేసి ఆర్థిక స్వావలంబన చేకూర్చడం చాలా గొప్ప విషయం. ఇన్ని రోజులు ఉద్యోగాలు, ఉపాధి లేకుండా కుటుంబ పోషణ భారంగా మారిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరం. ఈ పథకం నిరుపేద దళిత కుటుంబాల్లో వెలుగులు నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్



నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామాలలో శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతారం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజా ప్రతినిధులు యువకులతో పాటు అందరిని ఏకం చేసి దశాబ్ది ఉత్సవాల భాగస్వామ్యం చేస్తానని చెప్పారు. ప్రజలకు ఏదైనా సమస్య వాటిని నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

భూ సంబంధిత పిటిషన్లను తీసుకుంటున్నారా?

భూ సంబంధిత సమస్యలు పోలీస్ స్టేషన్లు పరిష్కారం కావు, సివిల్ సమస్యలను బయట పరిష్కరించుకోవాలి

గంజాయి నియంత్రణపై చర్యలు తీసుకున్నారా?

గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఇటీవల గంజాయిని అమ్మే వారిపై కేసులు నమోదు చేశాం.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేశారా?

ప్రతిరోజు సాయంత్రం బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనం నడిపితే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం.

ద్విచక్ర వాహనం మైనర్లు నడుపుతున్నారా?

.ద్విచక్ర వాహనాలను నడుపుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. మైనర్లకు తల్లిదండ్రులు టెలిఫోన్లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని అన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకున్నారా?

గ్రామాలలో అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నము. గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటిస్తున్నాం. ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం.

గ్రామాలలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారా?

గ్రామాలలో ఏదైనా సమస్యలు వాటిల్లుతే 100 సమాచారం అందించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరించిన స్థానిక ప్రజాప్రతినిదుల ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. బస్టాండ్‌లో వద్ద మహిళలతో విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిని విడిచిపెట్టం. బస్సులలో వికృత చేష్టలు చేసేవారిపై నిగా పెడతామని తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పని చేస్తాం.





దండగ అన్న వ్యవసాయం పండగలా మారింది : గడ్డం హన్మండ్లు, మాజీ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, వేములవాడ




సమైఖ్యాంధ్ర పాలనలో అనాడు గుక్కెడు నీళ్ల కొరకు తిప్పలు పాడిన తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో, సీఎం కెసిఆర్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నేడు ఎక్కడ చూసిన చెరువులు, కుంటలు, కాలువలు, ప్రాజెక్టులు నిండి ఉండటం మామూలు విషయం కాదు. స్వయానా కెసిఆర్ రైతు, రైతుల కష్టాలు తెలిసిన వాడిగా, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే దృఢ సంకల్పంతో నిర్మించిందే కాళేశ్వరం ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుతో నేడు వానకాలం, ఎండకాలం అనే తేడా లేకుండా ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించడం చాలా గొప్ప విషయం. మండు వేసవిలోనూ రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, నదులు నిండుకుండలా మారి పరవళ్లు తొక్కుతున్నాయంటే ఈ ఘనత కేవలం సీఎం కెసిఆర్‌కె దక్కుతుంది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయం నేడు తెలంగాణలో పండగలా మారి ధాన్యపు సిరులు కురిపిస్తుంది. ఇది కదా తెలంగాణ అభివృద్ధి అంటే...

నిరంతర విద్యుత్ సరఫరాకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ : రేగులపాటి హరిచరణ్ రావు, సెస్ డైరెక్టర్, వేములవాడ అర్బన్ మండలం



నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరెంట్ ఉంటే వార్త అవుతుండే కానీ నేడు తెలంగాణలో కరెంట్ పోతే వార్త అవుతుంది. నాడు వ్యవసాయానికి రోజుకు 8గంటలు మాత్రమే కరెంట్ సరఫరా ఉంటుండే, అందులోనూ షిఫ్టులు, దీంతో ఎంతో మంది రైతులు రాత్రి వేళల్లో పోలాల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురై మరణించిన సందర్భాలు అనేకం. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని రైతన్నల కరెంట్ కష్టాలు తీర్చేలా 24గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తుండటం శుభ సూచకం. ఇది ఎంతో మంది రైతులకు ఉపయోగకరం. దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో 24గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూ, ఇంకా మిగులు విద్యుత్‌శక్తిని పక్క రాష్ట్రాలకు అందిస్తున్నాం. ఇది చాలదా విద్యుత్‌శక్తి రంగంలో రాష్ట్రం సాధించిన ప్రగతికి గుర్తింపు.

గొప్ప పథకం 'షాదీ ముబారక్' : పీర్ మహమ్మద్, డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, వేములవాడ




సమైఖ్యాంధ్ర పాలనలో వివక్షకు గురైన ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి సీఎం కెసిఆర్. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పేదింటి ముస్లిం ఆడబిడ్డ తన వివాహ సమయంలో కుటుంబ సభ్యులకు భారం కాకుడాదని, వారి కుటుంబాల్లో ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప పథకం 'షాదీ ముబారక్'. అలాగే సీఎం కెసిఆర్ నాయకత్వంలో రూపుదిద్దు కుంటున్న జనాభా ప్రతిపాదికన మైనార్టీ రిజర్వేషన్ల పెంపు అనేది ఎంతో సంతోషకరమైన విషయం.













అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

పెద్దపల్లి - కరీంనగర్

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | శుక్రవారం 02 జూన్ 2023 | www.navatelangana.com



ప్రగతి ప్రస్థానం చాటేలా...

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- 21 రోజుల పాటు రోజుకొక రంగం.. ఒక్కో ప్రభుత్వ శాఖల కార్యక్రమాలు
- ఉత్సవాల జయప్రదానికి తలమునలకలవుతున్న శాఖ అధికారులు, సిబ్బంది
- శకటాలు, ఇతర ప్రదర్శనలు, కళాకారుల ఆటాపాటలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ల నుంచి దిశానిర్దేశం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

తొమ్మిదేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని యావత్ భారతావనికి తెలియజేస్తూ.. తొమ్మిదేళ్లలో కేసీఆర్ సర్కార్ చేసిన అభివద్ధిని ప్రజలకు మరోసారి గుర్తుచేస్తూ.. స్వరాష్ట్రం కోసం తెలంగాణ అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా.. అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్కారు నడుబిగించింది. అందులో భాగంగా ఆయా తరువాయి 2లో..

అభివృద్ధి పథంలో పెద్దపల్లి జిల్లా

ఒకవైపు 'కాళేశ్వరం' జలాలు, మరోవైపు అభివృద్ధి కట్టడాలు



నవతెలంగాణ-పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా అంటేనే ఒక భాగం మొత్తం పారిశ్రామిక ప్రాంతం.. ఒక భాగం వ్యవసాయ ప్రాంతం. దీంతో పాటు పక్కనే గోదావరి నది జలాలు, మరోవైపు సింగరేణి గనులు. దాని పక్కనే ఎన్టీపీసీ విద్యుత్తు వెలుగులు. అయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ తరువాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి ప్రాంతం వెనుకబాటుకు గురైన విషయం అందరికీ తెలిసిందే. తెలంగాణ ఏర్పడిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజల దరిచేరేందుకు చిన్న జిల్లాలను ఏర్పాటు చేసింది.

పెద్దపల్లి జిల్లా ఏర్పాటు..

2016 అక్టోబరు 11న జిల్లాల పునర్విభజనలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఏర్పాటు అయింది. పెద్దపల్లి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత జిల్లాలో రామగిరి, అంతర్గాం, పాలకుర్తి మండలాలు కొత్తగా ఏర్పాటయ్యాయి. వాటితో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ నగర పంచాయతీలు మున్సిపాలిటీగా ఏర్పాటయ్యాయి. ఇదే విధంగా 266 గ్రామ పంచాయతీలు కూడా ఏర్పడ్డాయి.

పెద్దపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత..

పెద్దపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత ఒకవైపు పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం.. మరోవైపు పెద్దపల్లి వ్యవసాయక ప్రాంతం అభివృద్ధి వైపు ప్రయాణిస్తున్నాయి .దీంతో పాటు జిల్లాలోని పరిపాలన సౌభాగ్యం కోసం అధికారిక భవనాలు కూడా నిర్మితమయ్యాయి. ప్రజల ఆరోగ్యం కోసం విద్య, వైద్యం కోసం కొన్ని కట్టడాలు కూడా జరిగాయి. రామగుండాన్ని ఆనుకొని ఉన్న గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం 2016 లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలు తరువాయి 2లో..

అభివృద్ధి పథంలో పెద్దపల్లి జిల్లా


నందిమేడారం పంప్‌హౌజ్

▸ మొదటిపేజీ తరువాయి

చేపట్టింది. అందులో భాగంగా మంథని సమీపంలోని మంథని మండలం కాజీపేట గ్రామ వద్ద సుందిళ్ల సిరిపురం పార్వతి బ్యారేజ్, అంతర్గాం మండలం గోలివాడ వద్ద పార్వతీ పంప్ హౌస్, ధర్మారం మండలం నంది మేడారం వద్ద నంది పంప్ హౌస్, అండర్ టర్నల్ నిర్మాణాలను చేపట్టింది. దీంతో పాటు అప్పటికే ఉన్న జిల్లాలో అప్పటికే ఉన్న డి 86, డి 83 కాలువలను మరమ్మతులు చేపట్టి నిజాంసాగర్‌లో నీటిని పెద్దపల్లి జిల్లాలో సరఫరా చేస్తున్నారు. దీనివల్ల ఒకప్పటి చివరి ఆయకట్టు వరకు సాగునీరు పుష్కలంగా పారుతుంది. అదేవిధంగా సింగారేణిలో ఎన్టీపీసీ వద్ద తెలంగాణ థర్మల్ పవర్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వం నిర్మించింది.

పరిపాలన సౌలభ్యం కోసం అద్భుత భవన నిర్మాణాలు..

పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనుల్లో భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన భవన నిర్మాణాలను నిర్మించింది. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్ద కాలువల క్యాంపు వద్ద జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయ భవనాలను నిర్మించింది. వాటితో పాటు అధికార పార్టీ అయిన టీఆర్ఎస్ భవనాన్ని నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. దీంతో పాటు దశాబ్దాల తరబడి పెండింగులో ఉన్న మూడు మండలాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కున్నారం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఆ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు వైద్య రంగానికి సంబంధించి ప్రధానంగా పెద్దపల్లి జిల్లాలో చిరకాల కోరిక అయిన రామగుండంలో మెడికల్ కాలేజీ భవన నిర్మాణం, పెద్దపల్లి, మంథని కేంద్రాల్లో మాతా శిశు కేంద్రాల నిర్మాణాన్ని ఆ శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. దీంతో పాటు పల్లె దావఖానాలు, బస్తీ దావఖానలను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో రామగుండంలో నిర్మించ తలపెట్టిన రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని, పోలీస్ విశ్రాంతి భవనాన్ని రామగిరి, అంతర్గాం, పాలకుర్తి పోలీస్ స్టేషన్ భవనాలతో పాటు రామగుండంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆ శాఖ మంత్రి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే.

సంక్షేమ పథకాలు..

అభివృద్ధి పనులతో పాటు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి మండల కేంద్రాలకు డబుల్ రోడ్ల నిర్మాణాలు, మన ఊరు మన బడి కార్యక్రమాల కింద పాఠశాల భవనాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీల భవనాలు కూడా నిర్మితమయ్యాయి. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు పెన్షన్లు, గొర్రెల పంపిణీ వంటి పథకాలు పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా అమలైనట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రగతి ప్రస్థానం చాటేలా...

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు


కరీంనగర్‌లో ముస్తాబైన కార్యాలయం

▸ మొదటిపేజీ తరువాయి

జిల్లాలవారీగా ప్రభుత్వ శాఖల ప్రగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రదర్శనలు, ఆటాపాటలతో తెలియజేయాలని కార్యక్రమాలనూ రూపొందించింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం మర్నాడు 3వ తేదీ నుంచి ఈనెల 21 వరకు రోజుకో శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆయా శాఖ మంత్రులతో సీఎం సమీక్షించగా... జిల్లాస్థాయిలో మంత్రులు, కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతోనూ సమీక్షించారు. కార్యక్రమాల రూపకల్పన చేశారు. అయితేఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన నిధుల విషయంలో పలు శాఖలు తర్జనభర్జన పడుతున్నాయి. సంబంధిత శాఖ రాష్ట్ర కేంద్రం నుంచి అరకొరగానే వ్యయం పంపించడంతో మిగిలిన ఖర్చు ఎలా అనే సందిగ్ధంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది ఆలోచనలో పడ్డారు.

21 రోజులపాటు సాగే ఉత్సవాల షెడ్యూల్ ఇదే...

జూన్ 2 : ఆయా జిల్లా కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ నిర్వహిస్తారు. దశాబ్ది ఉత్సవాల సందేశాలను మంత్రులు ప్రసంగిస్తారు.

జూన్ 3 : తెలంగాణ రైతు దినోత్సవం పేరుతో అన్ని రైతు వేదికల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో మండలాలవారీగా క్లస్టర్ అధికారులను నియమించారు. వారి ఆధ్వర్యంలో సాగు రంగంలో సాధించిన విజయాలను, ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాల విశిష్టతను తెలియజేసే ప్రదర్శనలు ఉంటాయి. అనంతరం రైతులతో కలిసి సామూహిక భోజనాలు ఉంటాయి.

జూన్ 4 : 'సురక్షా దినోత్సవం' పేరుతో పోలీసుశాఖ వారు శాంతిభద్రతల పరిరక్షణకు చేస్తున్న కషిని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రదర్శనలు ఇస్తారు. సమర్థవంతమైన సేవలందించే సిబ్బంది జిల్లాస్థాయిలో అవార్డులూ అందిస్తారు.

జూన్ 5 : 'తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం' పేరుతో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రూపొందించారు. 24గంటల కరెంటు సహా పరిశ్రమలు, సాగు రంగానికి అందించిన కరెంటు సరఫరాతో సాధించిన విజయాలను ప్రదర్శించనున్నారు. ఇదేరోజు రామగుండంలో సింగరేణి సంబురాలు నిర్వహించనున్నారు.

జూన్ 6 : 'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం' పేరుతో పారిశ్రామిక వాడల్లో సభలు నిర్వహిస్తారు. ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తారు. ముఖ్యంగా రాజన్నసిరిసిల్ల జిల్లా పవర్‌లూమ్ పరిశ్రమ, రామగుండం కార్మికక్షేత్రంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జూన్ 7 : 'సాగునీటి దినోత్సవం' పేరుతో ఈ సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే సభల్లో మంత్రులు పాల్గొననున్నారు.

జూన్ 8 : 'ఊరూరా చెరువుల పండుగ' పేరుతో ప్రతి గ్రామంలో డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గోరేటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుమీద ఇతర కవులు రాసిన పాటలను వినిపిస్తారు. మత్స్య కారుల వలల ఊరేగింపునూ నిర్వహిస్తారు. చెరువు కట్టలపై సభలు నిర్వహించి అక్కడే ప్రజలతో కలిసి సామూహిక భోజనాలు చేస్తారు.

జూన్ 9 : 'తెలంగాణ సంక్షేమ సంబురాలు' పేరుతో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలు నిర్వహిస్తారు. తెలంగాణ సంక్షేమంలో సాధించిన విజయాలను, ఇతర రాష్ట్రాలకు, దేశానికి దిక్సూచిగా మారిన తీరును ప్రదర్శనల రూపంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 10 : 'తెలంగాణ సుపరిపాలన దినోత్సవం' పేరుతో నాలుగు జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగిన మేలును ఆటాపాటలతో ప్రదర్శిస్తారు.

జూన్ 11 : 'తెలంగాణ సాహిత్య దినోత్సవం' పేరుతో జిల్లా స్థాయిలో కవి సమ్మేళనాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం కరీంనగర్‌లో పెద్దఎత్తున సాహితీవేత్తలు హాజరయ్యేలా ఆహ్వానాలు పంపారు. తెలంగాణ అస్తిత్వం, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా జిల్లా స్థాయిలో కవితల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారు.

జూన్ 12 : 'తెలంగాణ రన్' పేరుతో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్‌ను పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

జూన్ 13 : 'తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం' పేరుతో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశంలో వివరిస్తారు. ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానిస్తారు.

జూన్ 14 : 'తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం' పేరుతో ఆరోగ్యరంగంలో అభివద్ధి గురించిన సందేశాలను, వైద్య విధానాల ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధి గురించి వివరిస్తారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలను రూపొందించారు.

జూన్ 15 : 'తెలంగాణ పల్లె ప్రగతి' పేరుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు సాధించిన ప్రగతిని తెలిపే పలు కార్యక్రమాలుంటాయి. అవార్డు సాధించిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు, ఉత్తమ మండలాల ఎంపీపీలను సన్మానిస్తారు. ఇది ఆయా జిల్లా పంచాయతీ శాఖలు నిర్వహిస్తాయి.

జూన్ 16 : 'తెలంగాణ పట్టణ ప్రగతి' పేరుతో రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్ సహా ఉమ్మడి జిల్లాలోని 14 మున్సిపాలిటీల్లో సాధించిన ప్రగతిని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 17 : 'తెలంగాణ గిరిజన ఉత్సవం' పేరుతో కొత్తగా ఏర్పడిన గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరిస్తారు.

జూన్ 18 : 'తెలంగాణ మంచి నీళ్ల పండుగ' పేరుతో తాగునీటి రంగంలో మిషన్‌భగీరథ సాధించిన విజయాలను, ఇంటింటికీ నల్లాలు బిగించి ఉచితంగా నీరందిస్తున్న తీరును వివరిస్తారు.

జూన్ 19 : 'తెలంగాణ హరితోత్సవం' పేరుతో అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటుతారు. ఆయా జిల్లాల అటవీశాఖలకు ఈ బాధ్యత అప్పగించారు.

జూన్ 20 : 'తెలంగాణ విద్యాదినోత్సవం' పేరుతో విద్యా సంస్థల్లో సభలు నిర్వహిస్తారు. అదేరోజున సిద్ధమైన మనఊరు-మనబడి పాఠశాలలను ప్రారంభిస్తారు. పలు పాఠశాలల్లో గ్రంథాలయాలను, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభిస్తారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తారు.

జూన్ 21 : ' తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం' పేరుతో ప్రముఖ దేవాలయాలు, మసీదులు, చర్చీలు, ఇతర మత ప్రార్థనా మందిరాల్లో వివిధ కార్యక్రమాలు ఉంటాయి.

జూన్ 22 : 'అమరుల సంస్మరణ' పేరుతో గ్రామగ్రామాన, పట్టణాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు.

కాళేశ్వరం అ'ద్వితీయం'



నవతెలంగాణ - కరీంనగర్‌ప్రాంతీయ ప్రతినిధి

2019 జూన్ 21 సాగునీటి చరిత్రలో అపూర్వఘట్టంగా చెప్పవచ్చు. ఆ రోజు కాళేశ్వరంప్రాజెక్టు ప్రారంభించి మూడేండ్లలోనే బృహత్తర లక్ష్యాన్ని నెరవేర్చిన రోజుగా చెప్పవచ్చు. కాళేశ్వర జలాలతో తొలి ఫలాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లానే అందుకుంది. ప్రాజెక్టు పూర్తయి ఇప్పటివరకు సుమారు 200టీఎంసీల నీటిని ఈ నాలుగేండ్లలో ఎగువకు పరవళ్ల తొక్కాయి. దీంతో బరాజ్‌లు, డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. నట్టెండలోనూ చెరువులు మత్తళ్లు దూకాయి. ఒకప్పుడు చుక్కనీరు లేక బీళ్లుగా మారిన భూములు పచ్చని పంటలతో సస్యశ్యామలం అయ్యాయి. అందుకు పదేండ్ల కిందటి వరకు 3లక్షల ఎకరాల విస్తీర్ణం కూడా దాటని ఉమ్మడి జిల్లా వరి పంట ఇప్పుడు ఏకంగా 11లక్షల ఎకరాల విస్తీర్ణానికి చేరుకోవడమే ఇందుకు అద్దం పడుతుంది. దిగుబడులూ అదేస్థాయిలో వస్తున్నాయి. ఒకప్పుడు 3లక్షల మెట్రిక్‌టన్నులు కూడా రాని ధాన్యం దిగుబడి ఇప్పుడు ఏకంగా 15లక్షల మెట్రిక్‌టన్నులకుపైగా చేరుకుంది.

2019 జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించింది. కాళేశ్వరం దిగువన గోదావరిలో కలుస్తున్న ప్రాణహిత జలాలను ఒడిసిపట్టి ఎగువన ఉన్న బీడు భూములకు మళ్లించడమే లక్ష్యంగా గోదావరిని ఎగువకు పారించారు. సముద్రమట్టం నుంచి 618 మీటర్ల ఎత్తువరకు నీటిని ఎత్తిపోసేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. నాలుగేండ్లుగా కాళేశ్వరం లింక్ -1,2 ద్వారా నీటిని నిరంతరంగా ఎత్తిపోస్తున్నారు. ఈ రోజువరకు ప్రాజెక్టు నుంచి 200టీఎంసీల నీటిని ఎత్తిపోశారు.

- గోదావరి ఎదురెక్కి నాలుగేండ్లు పూర్తి
- వంద టీఎంసీలకుపైగా ఎత్తిపోతలు
- బరాజ్‌లు, డ్యామ్‌లకు జలకళ
- నట్టెండలోనూ మత్తళ్లు దూకిని చెరువులు
- గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణం
- రూ.వేల కోట్లతో పంట దిగుబడులు, మత్స్యసిరులు

కాళ్వేర్యం ఎత్తిపోతల రూపమిదే...

- సముద్ర మట్టానికి 93మీటర్ల ఎత్తులో 16.17టీఎంసీల సామర్థ్యంతో లక్ష్మీబరాజ్‌ను నిర్మించారు. ప్రపంచంలోనే అదిపెద్ద పొడవైన లక్ష్మీపంప్‌హౌజ్‌కు రూపకల్పన చేశారు. నిత్యం 3టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా 17 పంపులను బిగించారు.
- లక్ష్మీపంప్‌హౌజ్‌కు ఎగువన సముద్రమట్టానికి 117.70మీటర్ల ఎత్తులో 10.87టీఎంసీల సామర్థ్యంతో సరస్వతీ బరాజ్‌ను 66గేట్లతో నిర్మించారు. ఇక్కడ ప్రతిరోజూ 3టీఎంసీల నీటిని పంపింగ్ చేసేందుకు వీలుగా 12 మోటార్లతో సరస్వతీ పంప్‌హౌజ్ నిర్మించారు. వీటితో ఫోర్‌బే ద్వారా వచ్చిన నీటిని ఎత్తిపోసేందుకు సముద్రమట్టానికి 127మీటర్ల ఎత్తులో 8.83టీఎంసీల సామర్థ్యంతో 74గేట్లతో పార్వతీ బరాజ్‌ను నిర్మించారు. నేటివరకు ఇక్కడి నుంచి 200 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. ఇక్కడి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని పంపింగ్ చేస్తున్నారు.
- ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ నుంచి ధర్మారం మండలం నందిమేడారం శివారులో భూగర్భంలోనే భారీ పంప్‌హౌజ్‌ను నిర్మించారు. ఇక్కడ 0.5టీఎంసీల సామర్థ్యంతో సర్జ్‌పూల్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ పాలకుర్తి మండలం వేంనూర్‌లో పంప్‌హౌజ్ నుంచి 1.1కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ నుంచి, 9 కిలోమీటర్ల మేర జంట సొరంగాల ద్వారా టన్నెల్‌లోకి వచ్చేలా నిర్మించారు. అక్కడి సర్జ్‌పూల్‌లోకి వచ్చే ఎల్లంపల్లి నీటిని మేడారం రిజర్వాయర్‌లోకి ఎత్తిపోసేందుకు పంప్‌హౌజ్‌లో 127.6మెగావాట్ల సామర్థ్యం ఉన్న ఏడు మోటార్లను ఏర్పాటు చేశారు. ఒక్కో మోటార్ 105మీటర్ల ఎత్తున ఉన్న ఉపరితలంపైకి నీటిని ఎత్తిపోస్తోంది. ఈ ఏడు మోటార్లు ఏకకాలంలో 24గంటలు నడిస్తే రెండు టీఎంసీల నీరు ఎత్తిపోస్తోంది.
- మేడారం రిజర్వాయర్ నుంచి నీటిని రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి బరాజ్‌లోకి తరలిస్తున్నారు. ఇక్కడి నుంచి నీటిని రాజన్నసిరిసిల్ల జిల్లాలోని మధ్యమానేరు (రాజరాజేశ్వర జలాశయానికి)కు పంపింగ్ చేస్తున్నారు. లక్ష్మీపూర్‌లోని గాయంత్రిపంప్‌హౌజ్‌లో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 139 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ఏడు బహుబలి మోటార్లతో అతిపెద్ద అండర్‌గ్రౌండ్ పంప్‌హౌజ్‌ను నిర్మించారు.
- మధ్యమానేరుకు చేరుకున్న నీటిని అంతగిరి రిజర్వాయర్, రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ వరకు గోదావరి నీరు పరవళ్ల తొక్కింది. ఇలా మేడిగడ్డ నుంచి కాళేశ్వరం జలాలు సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం జూటియాతాండ వరకు 450కిలోమీటర్లు ప్రవహించి వెళ్తున్నాయి. నిజామాబాద్ జిల్లా నిజాంసాగర్ వరకు 375 కిలోమీటర్లు ప్రవహించి, మేడిగడ్డ నుంచి 295కిలోమీటర్ల దూరంలోని కొండపోచమ్మ వరకూ నీళ్లు వెళ్తున్నాయి.
- ఈ నెలలోనే రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో 9వ ప్యాకేజీ కింద నిర్మించిన మల్కపేట రిజర్వాయర్‌లోకి నీళ్లు పంపింగ్ చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చారు.

విస్తారంగా పంటలు.. పెరిగిన సాగు విస్తీర్ణం

పదేండ్ల కిందటి వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 5లక్షల ఎకరాలు కూడా దాటలేదు. అందులోనూ వరి 20శాతం ఉంటే మిగిలిన 70శాతం పత్తి, మరో 10శాతంలో ఇతర పంటలు సాగయ్యేవి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది. మొత్తం సాగు విస్తీర్ణమే దాదాపు 12లక్షల ఎకరాలకుపైగా పెరిగింది. అందులో 80శాతం వరి పంటనే సాగవుతోంది. పత్తి కేవలం 15శాతానికి పడిపోయింది. దశాబ్దాలుగా బీడుభూములుగా ఉన్న మెట్టప్రాంతాల్లోని గ్రామాలు ఇప్పుడు గోదావరిజిల్లాలుగా తలపిస్తున్నాయి. ఎక్కడా చూసినా చెరువులు, ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుని సాగు,తాగునీటికి ఢోకాలేకుండా పోయింది. మరోవైపు మత్స్యసిరులూ పెరిగాయి. ఇక్కడ ఉత్పత్తి అయ్యే చేపలు సముద్రతీరంలోని జిల్లాలకు ఎగుమతి అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజూ టన్నుల కొద్దీ చేపలు ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి అవుతుండటంతో మత్స్యపరిశ్రమలో ఉపాధి కూడా పెరిగిందని చెప్పవచ్చు.

వరప్రదాయిని కాళేశ్వరం



కాళేశ్వరంప్రాజెక్టు రాష్ట్ర ప్రజల పాలిట వరప్రదాయినిగా నిలిచింది. ప్రతి ఎకరాకూ సాగు నీరు అందించాలనే లక్ష్యంగా ఈ బృహత్తర నీటిపారుదల పథకానికి రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల రుణాన్ని తీర్చుకున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని రాష్ట్రం ఏర్పడి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్ల కాలంలో పచ్చని తెలంగాణను ఆవిష్కరించగలిగాం. ఇదంతా కేసీఆర్ దార్శనికతకు, ప్రజల సహకారినికి నిదర్శనంగా నిలుస్తుంది.

- గంగుల కమలాకర్,
రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమశాఖ మంత్రి

స్మార్ట్ పరుగులు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ స్మార్ట్‌సిటీగా అభివృద్ధిపథంలో పరుగులు పెడుతోంది. నాలుగేండ్లలో రూపురేఖలన్నీ మారి సుందరీకరణ దిశగా తుది దశకు చేరుకుంటోంది. రూ.410కోట్లతో చేపట్టిన ప్రపంచస్థాయి మానేరురివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ఏడాదిలోనే వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేసుకుంది. కరీంనగర్ - సదాశివపల్లిని కలుపుతూ రూ.215కోట్లతో కేబుల్‌బ్రిడ్జి నిర్మాణమూ పూర్తయి మణిహారంగా మారింది. ప్రధానంగా ఇండ్లపై ఉన్న లూజ్ లైన్ల సమస్య పరిష్కారమైంది. దశాబ్దాల తాగునీటి గోసకు మిషన్‌భగీరథతో బ్రేక్ పడింది. ఐటీ టవర్‌తో స్థానిక కంపెనీలకు, యువతకు ఉపాధి లభిస్తోంది.

- ప్రపంచస్థాయిపర్యాటక కేంద్రంగా మారన్ను మానేరు రివర్‌ఫ్రంట్
- ఏడాదిలోనే రిటైనింగ్‌వాల్ పనులు పూర్తి
- రూ.410కోట్ల నిధులతో సాగుతున్న ప్రాజెక్టు పనులు...
- ఇప్పటికే రూ.224కోట్లతో పూర్తయిన కేబుల్‌బ్రిడ్జి నిర్మాణం
- నగరంలో ప్రతిరోజూ మంచినీటి సరఫరాకు అడుగులు
- రూ.116కోట్ల నిధులతో మిషన్ భగీరథ పూర్తి
- ఐటీటవర్ నిర్మాణంతో స్థానిక కంపెనీలకు చోటు
- పార్కులు, చౌరస్తాల సుందీకరణతో కరీంనగర్‌కో లుక్కు...

కేబుల్‌బ్రిడ్జితో కొత్త సొబగులు..

కరీంనగర్ నుంచి మానకొండూర్ వెళ్లే పాత రహదారిలోని మానేరు నదిపై రూ.224 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. 147 కోట్లతో కేబుల్‌బ్రిడ్జి నిర్మించగా, మిగిలిన నిధులతో అప్రోచ్ రోడ్లు, ఇతర పనులు తుది దశకు చేరుకున్నాయి. కేబుల్ బ్రిడ్జిని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.6.50 కోట్లతో డైనమిక్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. జర్మన్ టెక్నాలజీతో 45 వేల పిక్సెల్స్, 65 వేల కలర్స్‌తో ఉండే డైనమిక్ లైట్లను బిగిస్తున్నారు. బ్రిడ్జి పైన 10/30 సైజులో బ్రిడ్జికి రెండు వైపులా నాలుగు భారీ స్క్రీన్లను ఏర్పాటు చేసి చిన్నపాటి లైవ్‌షోలు, మెస్సేజ్ బిట్స్‌ను ప్రదర్శించనున్నారు.

తుదిదశకు రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు

- రాష్ట్రం ఏర్పాడ్డాక తొలిసారి కరీంనగర్‌కు వచ్చిన ముఖ్యమంత్రి నగరంలోని రోడ్ల అభివృద్ధికి రూ.110కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేశారు. ఇవేగాకుండా సీఎం అస్యూరెన్స్ కింద రూ.350కోట్లు మంజూరు చేశారు. స్మార్ట్‌సిటీ కింద వచ్చిన నిధులతో కలుపుకుని నగరంలో రోడ్లు దాదాపు పూర్తికావచ్చాయి.
- నగరంలోని 14.5 కిలోమీటర్ల ప్రధాన రోడ్లన్నీ 100 ఫీట్ల మేరకు విస్తరించారు. ఆ ప్రధాన రోడ్డుకు లింకు దారులన్నీ సీసీ రోడ్లుగా మలిచారు. మొత్తంగా రూ.600కోట్లతో నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పన వేగంగా సాగుతున్నాయి.
- రూ.3.5 కోట్ల వ్యయంతో అన్ని ప్రాంతాల్లోనూ 30కి పైగా మాడ్రన్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించారు. రూ.3 కోట్ల వ్యయంతో 35 ప్రాంతాల్లో ఓపెన్ జిమ్స్, రూ.2.75 కోట్లతో 12 ప్రాంతాల్లో వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేశారు.
- రూ.12 కోట్లతో 13 చౌరస్తాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మరో రూ.12 కోట్ల వ్యయంతో 14 పార్కు స్థలాల్లో సుందరీకరణ పనులు పూర్తి చేశారు.రూ.25 కోట్లతో వైకుంఠధామాల పునరుద్ధరించారు.




- దశాబ్దాల తాగునీటి గోసకు మిషన్ భగీరథతో చెక్ పెట్టారు. అర్బన్ మిషన్ భగీరథ కింద కరీంనగర్ నగరపాలక సంస్థ రోజూ నీటి సరఫరా కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు.
- 116 కోట్లతో ఎల్ఎండీ నుంచి రా వాటర్ తీసుకోవడం, ఫిల్టర్ బెడ్స్ నిర్మాణం, కొత్తగా శాతవాహన యూనివర్సిటీలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం, అక్కడి నుంచి సహజ పద్ధతిలో నగరంలో వివిధ రిజర్వాయర్లను నింపేందుకు చర్యలు తీసుకున్నారు.
- 45 కిలోమీటర్ల మేరకు నూతన పైపులైన్లు కూడా వేసి ప్రతిరోజూ అన్ని డివిజన్లు, కాలనీల్లోనూ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల్లోనే తాగునీరు సరఫరా చేస్తున్నారు.
- కరీంనగర్‌లో ఐటీ టవర్ ఏర్పాటుతోపాటు మెడికల్, నర్సింగ్ కాలేజీ ఏర్పాటయ్యాయి.
- నగరపాలక సంస్థ, శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) సంయుక్త ఆధ్వర్యంలో నగరానికి వచ్చే హైదరాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల రోడ్ల అన్నింటిల్లోనూ పెద్ద ఎత్తున రూ.7.75 కోట్లతో నలువైపులా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.

మెడికల్ కాలేజీలు.. ఆస్పత్రుల అప్‌గ్రేడ్

కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని తెలంగాణ విత్తనోత్పత్తి సంస్థకు చెందిన గోదాముల్లో తాత్కాలికంగా తరగతి గదుల నిర్మాణానికి రూ. 7 కోట్లతో పనులు సాగుతున్నాయి. ప్రధాన ప్రభుత్వ దవాఖానలో టీ హబ్‌ను ఏర్పాటు చేసి 57 రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో కేవలం 350 పడకలకే పరిమితమైన ప్రధాన దవాఖాన ఇపుడు 500 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. నగరంలో కొత్తగా మూడు పీహెచ్‌సీ, రెండు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ రూరల్‌లోనూ నూతనంగా చామన్‌పల్లిలో ఒక పీహెచ్‌సీని ఏర్పాటు చేశారు.

మా ధ్యాసంతా సిటీ డెవలప్‌మెంట్‌పైనే...



రాష్ట్రం ఏర్పడ్డాక కరీంనగర్‌పై ప్రేమ, అభిమానంతో సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే నగరం వెయ్యి కోట్లకుపైగా డెవలప్‌మెంట్ పనులు పూర్తి చేసుకుంది. దశాబ్దకాలం క్రితం నాటి పరిస్థితులకు, ఇప్పుడు కరీంనగర్‌లో పరిస్థితులను సమూలంగా అభివృద్ధిపథంలో మార్చగలిగారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మా ధ్యాసంతా అభివృద్ధిపైనే పెట్టి పని చేస్తున్నాం.

-వై. సునీల్‌రావు, కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్



శరవేగంగా జిల్లా అభివృద్ధి

- దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నవతెలంగాణ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



నవతెలంగాణ-పెద్దపల్లి:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను, జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 22 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా ప్రతిరోజు వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసే కార్యక్రమాలను రూపొందించామని వెల్లడించారు. దశాబ్ది వేడుకలకు సబంధించిన విశేషాల గురించి 'నవ తెలంగాణ' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కలెక్టర్ పలు విషయాలు వెల్లడించారు.

నవతెలంగాణ: నేటి నుండి 21 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఉద్దేశం ఏమిటి?

కలెక్టర్: ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటికి పది సంవత్సరాలు పూర్తి కావస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతంలో జరిగిన పరిస్థితులను, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధి పనులు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 21 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

నవతెలంగాణ: నేటి నుండి నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు ఎన్ని రోజుల పాటు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు?

కలెక్టర్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21 రోజుల పాటు ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించి, సంబంధిత శాఖల అధికారులతో పాటు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి పకడ్బందీగా, సాఫీగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశాం. నేడు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ తానిపర్తి భాను ప్రసాద్ రావు విచ్చేసి ఉదయం 8-45 గంటలకు ఎం.పి.డి.ఓ. కార్యాలయం వద్ద గల అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళులు అర్పించి, జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉదయం 8-58 గంటలకు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. జూన్ 3న రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 54 రైతు వేదికల వద్ద క్లస్టర్ల వారీగా స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి వ్యవసాయంలో సాధించిన ప్రగతి, ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ముందస్తు సాగు, భవిష్యత్తులో అధిక పంట దిగుబడి సాధించుటకు జాగ్రత్తలను వివరిస్తాం. అనంతరం రైతులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సహపంక్తి భోజనాలు చేస్తారు. 4న సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖచే జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయి. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నియోజకవర్గ స్థాయిలో, సింగరేణి ఏరియాలో నిర్వహిస్తాం, వ్యవసాయ రంగంలో 24 గంటల ఉచిత విద్యుత్తు, పరిశ్రమలకు పవర్ హాలిడే లేకుండా 24 గంటల సరఫరా, నాయి బ్రాహ్మణులు, రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు గురించి లబ్ధిదారుల సమక్షంలో వేడుకలు నిర్వహిస్తాం. జూన్ 6న పారిశ్రామిక ఉత్సవం రామగుండంలోని కుందనపల్లి వద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో నిర్వహిస్తున్నాం. జూన్ 7న సాగునీటి దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తాం. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆడియో విజువల్స్ చూపిస్తాం. 8న ఊరూరా చెరువుల పండుగ ప్రతి గ్రామ, మున్సిపాలిటీ స్థాయిలో సాయంత్రం వేళ చెరువు కట్ట వద్దకు బోనాలు, బతుకమ్మలతో ప్రజలతో కలిసి వెళ్లి కార్యక్రమాల నిర్వహణ, కట్ట మైసమ్మ పూజలు ఉంటాయి. 9న వివిధ శాఖలలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై సంక్షేమ సంబరాలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడంతో పాటు లబ్దిదారులకు గొర్రెల పంపిణీ, ఇళ్ల పట్టాలను అందిస్తాం. 10న జిల్లా స్థాయిలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించడం, ప్రజలకు చేరువ అయ్యే విధంగా ప్రతి శాఖలో వచ్చిన మార్పులు, దానివల్ల కలిగిన లాభాలను వివరిస్తాం. 11న జిల్లా స్థాయిలో సాహిత్య దినోత్సవంలో కవి సమ్మేళనాలు, కవితల పోటీలను నిర్వహిస్తాం. 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహిస్తాం. 13న మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసి మహిళలకు అందిస్తున్న బీడీ కార్మికుల పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, మొదలగు వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, మహిళా ఉద్యోగులను సన్మానిస్తాం. 14న వైద్య ఆరోగ్య దినోత్సవం. మన జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన రామగుండం మెడికల్ కాలేజీలో పండగ వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తాం. జూన్ 15న పల్లె ప్రగతి దినోత్సవం. ఉత్తమ సర్పంచులు, ఎంపీపీ లను సన్మానిస్తాం. జూన్ 16న మున్సిపల్ ప్రాంతాల్లో పట్టణ ప్రగతి దినోత్సవం ఉంటుంది. మున్సిపాలిటీలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందుతున్న సేవలు కల్పించిన మౌళిక సదుపాయాలను వివరించడం, జూన్ 17న గిరిజన గ్రామాల్లో గిరిజన ఉత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తాం. జూన్ 18న మంచినీళ్ల పండుగ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన నిర్వహిస్తాం. గ్రామంలో మహిళలచే సభ నిర్వహించి తాగునీటి కోసం కలిగిన ఇబ్బందులను అధిగమించిన అంశాలను వివరిస్తాం.

జూన్ 19న హరితోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాలను గ్రామ, పట్టణ ప్రాంతాల్లో చేయపడతాం. జూన్ 20న తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి విద్యా కేంద్రం, లైబ్రరీలలో కార్యక్రమాల నిర్వహణతో పాటు బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ, అలాగే పూర్తయిన మన ఊరు మన బడి పనులను ప్రారంభిస్తాం. జూన్ 21న ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థన మందిరాలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తాం. జూన్ 22న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిలో అమరులకు నివాళులు అర్పించు కార్యక్రమంతో దశాబ్ది ఉత్సవాలు ముగుస్తాయి.

నవతెలంగాణ: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి చిన్న జిల్లాల ఏర్పడిన తర్వాత జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు?

కలెక్టర్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి సులువుగా తీసుకెళ్లడానికి చిన్న జిల్లాలను 2016 లో ఏర్పాటు చేసింది. పెద్దపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జిల్లాలో కూడా నిర్వహించాం. అందులో ప్రధానంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం మెడికల్ కాలేజీ మంథని, పెద్దపల్లిలో మాతా శిశుకేంద్రాలు, పోలీస్ కమిషనరేట్ భవనాలు ప్రారంభించుకున్నాం. పోలీస్ గెస్ట్ హౌస్ పెద్దపల్లిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దశాబ్దాల నుండి పెండింగ్‌లో ఉన్న కున్నారం రైల్వే గేట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. మూడు మండలాలు, మూడు కొత్త మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. 266 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి.

నవతెలంగాణ : ఈ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కొత్త పథకాలను ప్రవేశపెట్టబోతోంది?

కలెక్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఈ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గృహలక్ష్మి పథకానికి సంబంధించి ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, రెండో విడత గొర్రెల పంపిణీ, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి కొత్త పథకాల కార్యక్రమాలు చేపట్టనుంది. రెండో విడత దళిత బంధు పథకానికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఇంకా రాలేదు.

చిన్న జిల్లాలతో గ్రామాలు, పట్టణాల అభివృద్ధి

- 'నవ తెలంగాణ' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ కుమార్



నవతెలంగాణ-పెద్దపల్లి:

నేటి నుండి జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో చేపట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల అభివృద్ధి పనులు, మార్పులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామనిపెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న జిల్లల ఏర్పాటుతో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ కుమార్ నవ తెలంగాణ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

నవ తెలంగాణ:

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మీరు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

అదనపు కలెక్టర్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక సంస్థల శాఖ ఆధ్వర్యంలో జూన్ 15న పల్లె ప్రగతి, 16న పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిర్వహిస్తాం. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన అభి వృద్ధి పనులు, గ్రామాల మార్పు, హరితహారం, పచ్చద నం, పరిశుభ్రత, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలపై గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగా హన కల్పిస్తాం. అదే విధంగా గ్రామాల అభివృద్ధితో వచ్చిన అవార్డులు, సర్పంచులు, ఎంపీపీలకు గ్రామ సభలు నిర్వహించి సన్మాన కార్యక్రమాలు చేపడతాం. అదేవిధంగా పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టిన హరిత హారం, ప్రకృతి వనాల నిర్వహణ, స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామాల నిర్మాణాలు, పట్టణ ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులపై వార్డుల స్థాయిలో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

నవ తెలంగాణ:

పెద్దపల్లి జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఏంటి?

అదనపు కలెక్టర్:

తెలంగాణ ఏర్పడిన తర్వాత చిన్న జిల్లాలు ఏర్పాటయ్యాయి. చిన్న జిల్లాలు ఏర్పాటు కావడంతో పాటు మండలాలు గ్రామ పంచాయతీలు కూడా ఏర్పాటయ్యాయి. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ అభివృద్ధి కోసం పల్లె ప్రగతి, పట్టణాల అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో మౌలికమైన సదుపాయాల కోసం స్మశాన వాటికలు, వైకుంఠధామాలు, సమీకృత మరుగుదొడ్ల నిర్మించింది. చెత్త సేకరించేందుకు హరితహారంలో మొక్కలు నాటి వాటికి నీటి సరఫరా కోసం ట్రాక్టర్లను ఇచ్చింది. దీనివల్ల గ్రామాల లో మార్పులు వచ్చాయి. అభివృద్ధి చెందాయి.

నవతెలంగాణ:

పెద్దపల్లి జిల్లాలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎటువంటి పనులు చేపట్టారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎటువంటి అవార్డులు వచ్చాయి?

అదనపు కలెక్టర్:

పెద్దపల్లి జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా గ్రామాలు, పట్టణాల్లో చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో జాతీయస్థాయిలో అవార్డులు వస్తున్నాయి. గత ఏడాది గ్రామాలకు సంబంధించి స్వచ్ఛభారత్‌లో మూడవ స్థానంలో అవార్డులు రాగా ఈ ఏడాది ఏకంగా మొదటి స్థానంలో జాతీయ స్థాయిలో అవార్డు వచ్చింది. ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో మూడో స్థానంలో అవార్డు వచ్చింది. పెద్దపల్లి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫైవ్ స్టార్ రేటింగ్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వచ్చింది. పట్టణాలకు సంబంధించి పెద్ద పెల్లి పట్టణం ఓడిఎఫ్ ప్లస్ ఫోర్ లో స్థానం లభించింది. తర్వాత రామగుండం ఎఫ్ఎస్‌టి లో స్వచ్ఛభారత్ లో స్థానం వచ్చింది.

నవతెలంగాణ:

పెద్దపల్లి జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు పెండింగులో ఉన్నాయని సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిపై?

అదనపు కలెక్టర్:

ఎన్ఆర్ఈజీఎస్ కింద ఏడాది క్రితం గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు గాను నిధులు పెండింగులో ఉన్న విషయం వాస్తవమే. పెద్దపల్లి జిల్లాలో రూ.30 కోట్ల నిధులు మూడు రోజుల క్రితమే అన్ని గ్రామాల ఖాతాల్లో జమ అయ్యాయి.

ప్రజల కలలు సాకారం చేస్తున్న పాలనాధ్యక్షుడు



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



నవతెలంగాణ-గోదావరిఖని:

ఆయన ధ్యాస ఎప్పుడూ ప్రజా సంక్షేమం పైనే.. ఆయన దీర్ఘకాలిక లక్ష్యం రామగుండం సమగ్ర అభివృద్ధే.. వేళా పాళా చూసుకోడు.. అలుపు సొలుపు లేదు.. పండగైనా పబ్బమైనా ప్రజల మధ్యనే! రోజుకు 16 గంటలు ప్రజలతోనే.. ప్రజల కోసమే పని చేసే ఆయనకు వ్యక్తిగత జీవితం లేదు. ఒంటరితనం ఆయన దరిదాపుల్లోకి కూడా రాదు. పుట్టింది ఒంటరిగానే కావచ్చుగాని, జీవిస్తున్నది సామూహికంగా.. కలలు కనండి! ఆ కలలను సాకారం చేసుకోండి అన్నది నానుడి. కానీ ప్రజల కలలు సాకారం చేస్తున్న పాలనాధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ప్రజల దశాబ్దాల కలలను నెరవేర్చిన నాయకుడు, అసాధ్యాలను సుసాధ్యం చేసిన అనితర సాధ్యుడు. ఎమ్మెల్యేగా తన నాలుగున్నరేళ్ల ప్రస్థానంపై తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ఓ స్పెషల్ స్టోరీ..

దశాబ్దాల కల నెరవేర్చిన వేళ

రామగుండం పారిశ్రామిక ప్రాంతం చుట్టూతా పరిశ్రమల నిలయం. సింగరేణి, ఎన్టీపీసీ, జెన్కో, తెలంగాణ పవర్ ప్లాంట్, బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ, ఆర్ఎఫ్సిఎల్ లో.. గని ప్రమాదం జరిగినా, రోడ్డు ప్రమాదం జరిగినా.. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ తరలించేలోగానే క్షతగాత్రులు మృత్యువాత పడుతున్న దుస్థితిని అధిగమించాలని కార్పొరేట్ వైద్య సేవల కోసం పేదల ముంగిట్లోకే మెడికల్ కళాశాలలో తీసుకొచ్చారు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్. జిల్లా కేంద్రం కాకపోయినా.. రాదు రాదు అని ప్రతిపక్ష నాయకులు ఎగతాళి చేసినా.. పట్టు వదలని విక్రమార్కుడిలా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి, మెప్పించి జిల్లా కేంద్రాలకే పరిమితమైన మెడికల్ కళాశాలను సాధించిన అనితర సాధ్యుడు కోరుకంటి చందర్. ప్రజల దశాబ్దాల కల సాకారమై 21 ఎకరాల విస్తీర్ణంలో, 510 కోట్లతో నిర్మితమైన మెడికల్ కళాశాల గత సంవత్సరం నవంబర్‌లో ప్రారంభమై 15 మంది మెడికోలు ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. అందుకోసం 100 పడకలుగా ఉన్న ఏరియా ఆసుపత్రిని 330 పడకలకు పెంచి, జనరల్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించారు. మెడికల్ కళాశాలకు సింగరేణి పేరు పెట్టాలని, కార్మికులకు ప్రత్యేక వార్డు కేటాయించాలని, కార్మికుల పిల్లలకు సీట్లలో రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో కోరారు.

ఎమ్మెల్యే చొరవతో పనిలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం

భూమి క్రయ విక్రయాలు, సంస్థలు, వివాహాల రిజిస్ట్రేషన్ల కోసం రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఇక్కడికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ఒక రోజుతో పని కాకపోతే ఒకటికి రెండుసార్లు సాక్షులను తీసుకువెళ్లాల్సిన అగచాట్లు తప్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రామగుండానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయించారు. ప్రస్తుతం పెద్దపల్లిలోనే నిర్వహించబడుతున్న ఆ శాఖ, రేపో మాపో ఆ కార్యాలయం గోదావరిఖనిలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించబోతోంది.

విలీన గ్రామాలకు విముక్తి

గత పాలకులు రామగుండం నియోజకవర్గంలోని కుందనపల్లి, లింగాపూర్ గ్రామాలను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. ఈ విలీనంతో తమకు ఉపాధి హామీ పథకం వర్తించకుండా పోతుందని ఆయా గ్రామాల ప్రజలు 2018లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన చందర్ దృష్టికి తీసుకురాగా, విముక్తి కలిగిస్తానని మాట ఇచ్చిన చందర్, ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖమాత్యులు కేటీఆర్‌ను కలిసి, విలీన గ్రామాల సమస్యలను విన్నవించి ప్రభుత్వ గెజిట్‌ని సవరింపజేశారు. ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయించారు.

పట్టు వదలని విక్రమార్కుడు.. ఫ్లైఓవర్ సాధకుడు

గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిన కుందన్‌పల్లి-బసంత్ నగర్ రాజీవ్ రహదారిపై రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో వన్ వే మూలంగా జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించారు. అటవీశాఖ, రైల్వే శాఖల అనుమతుల కోసం ఆయా శాఖల మంత్రులను, ఉన్నతాధికారులను కలిశారు. 11 కోట్ల 17 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించి, నిర్మాణ పనులు ప్రారంభించారు.

ఖనిలో రూపుదిద్దుకుంటున్న కోర్టు భవన సముదాయాలు

జిల్లా కేంద్రానికి వెళ్లడానికి కక్షిదారుల వ్యయ ప్రయాసలను తీర్చడానికి రెండుసార్లు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించి, గోదావరిఖనిలో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ఏర్పాటు చేయించారు. స్థానిక 25వ డివిజన్ చంద్రబాబు నాయుడు కాలనీలో 3 ఎకరాల సువిశాల స్థలంలో, 29 కోట్ల రూపాయల నిధులతో, 6 కోర్టు భవనాల సముదాయం, ఆరుగురు న్యాయమూర్తుల నివాస గృహాల కోసం గత ఫిబ్రవరిలో శంకుస్థాపనతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

రహదారుల నిర్మాణం..

వాహనదారుల ప్రయాస దూరం

యైటింక్లైన్ కాలనీకి-పోతన కాలనీకి మధ్య రహదారిలో బ్రిడ్జి లేకపోవడం మూలంగా ఆ కాలనీ వాసులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. వర్షాకాలం ఎడతెరిపి లేకుండా కురిసే వర్షాలతో రహదారి మధ్య పొటెత్తే వరదతో ఎటు వాహనాలు అటే. ఎన్నికల సమయంలో ఇచ్చే మాట ప్రకారం పోతన కాలనీ వద్ద బ్రిడ్జి, ప్రధాన రోడ్డు నిర్మించడంతో దశాబ్దాల కాలంగా ప్రజలు పడుతున్న అవస్థలు తొలగిపోయాయి. మార్గం సుగమం అయింది. పది కోట్ల రూపాయలు సింగరేణి నిధులతో మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ నుండి ఫైవింక్ లైన్ చౌరస్తా వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ఎల్బీనగర్- రమేష్ నగర్ బిటి రోడ్డు కంకరతేలి, గుంతలు పడి, వర్షాకాలం ఆ గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు కాదు కదా! కనీసం పాదాచారులైన నడవలేని దుస్థితి. 40 లక్షల రూపాయల కార్పొరేషన్ నిధులతో ఆ ప్రధాన రోడ్డు పనులు పూర్తి చేయించారు. అలాగే రాజేష్ థియేటర్ నుండి మార్కండేయ కాలనీ మీదుగా గౌతమి నగర్ వెళ్లే రహదారిని విస్తరించారు, పునర్నిర్మించారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జి, పాలకుర్తి మండలం కుక్కల గూడూరులో హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ధర్మారం క్రాస్ రోడ్ నుండి పుట్నూరు వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎలకలపల్లి నుండి గుంటూరు పల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఓ సాహసికుడా నీకు సలాం!

కరోనా బారిన పడ్డప్పుడు.. కన్నవారు, కట్టుకున్న వారు సైతం దరిదాపుల్లోకి కూడా వెళ్లలేని పరిస్థితుల్లో, మీకు నేనున్నానంటూ భరోసా యాత్ర నిర్వహించారు. వారి ఇంటి లోగిళ్లలోకే చొచ్చుకెళ్లి సుమారు 2000 మందికి మందులు, పౌష్టికాహారం ఇచ్చారు. మనోధైర్యాన్ని నింపారు. కోవిడ్ వార్డుల్లో తిరిగి మనిషి మనిషిని పలకరించారు. కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి విజయమ్మ భోజనాలయం ద్వారా పౌష్టికాహారాన్ని అందించారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో 500 ఎల్పీఎం కెపాసిటీ గల ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గోదావరి నది పోటెత్తి జాలర్లు చిక్కుకుపోయినప్పుడు, ఎడతెరిపిలేని వర్షాలు, వరదలతో సప్తగిరి కాలనీ ముంపుకు గురైనప్పుడు ఒడ్డున నిలబడి చూడకుండా రెస్క్యూటీంతో పాటుగా వెళ్లి, వృద్ధులను, పసిపిల్లలను, లేగ దూడలను ఒడ్డుకు చేర్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందు బాగాన నిలిచి, వందకు పైచిలుకు కేసులైనా వెరవక, 45 రోజుల జైలు జీవితం గడిపిన ఉద్యమ నాయకుడు, స్వరాష్ట్రం సిద్ధిస్తే తెలంగాణ బాగుపడుతుందని నమ్మిన ఉద్యమ నాయకుడే ప్రజల చేత ఎన్నుకోబడి, ఎమ్మెల్యే అయితే.. పరిపాలన ఎలా ఉంటుందో...ఉద్యమ నాయకుడే పాలకుడయితే సంక్షేమ పథకాలు ఎలా ప్రతి గడపకు చేరుతాయో నిరూపిస్తున్న ఎమ్మెల్యే చందర్‌కు హ్యాట్సాఫ్ చెబుతోంది 'నవ తెలంగాణ'.

వరి సాగులో టాప్

- తొమ్మిదేండ్లలో అనూహ్యంగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం
- ఏడాదిలో రెండుసీజన్లలో 6లక్షల ఎకరాల్లో సాగవుతున్న వైనం
- రెండేండ్లుగా వస్తున్న 12లక్షల మెట్రిక్‌టన్నుల మేర దిగుబడి
- రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లతో పోల్చితే రెట్టింపుఅయిన వ్యవసాయం
- 1.79లక్షల మంది ఏటా రెండు సీజన్లలో రైతుబంధు జమ
- రైతుబీమా ప్రారంభం నుంచి రూ.118కోట్లు బాధితకుటుంబాలకు అందజేత





రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో కరీంనగర్ జిల్లాలో సాగుకు అవసమైన నీరందక మొత్తం విస్తీర్ణంలో 60శాతం పత్తి పంట పండేది. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎల్‌ఎమ్‌డి సహా ఇతర రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ జలకళనే సంతరించుకున్నాయి. ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఏకంగా ఏడాదికి రెండు సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో సాగైన పంటల విస్తీర్ణం ఏకంగా 6.5లక్షల ఎకరాలకు విస్తరించింది. అందులోనూ పత్తిని వెనకునెట్టి వరి విస్తీర్ణం కూడా అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి కలిపి 2014లో 3లక్షల ఎకరాల్లో వరి సాగైతే.. ఏయేటికాయేడు పెరుగుతూ ఏకంగా ఏడాది మొత్తంలో 5.5లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రెండు సీజన్లు కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల దిగుబడిని సాధిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో సాగు పరిస్థితులపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనిమిది...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి:

2014లో తెలంగాణ ఏర్పడటం.. ఉద్యమపార్టీ కొలువు దీరడం.. తొమ్మిదేండ్లుగా పాలనసాగించడం నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులే సాధించిందని ఏయేటికాయేడు సాగైన పంటలు, పెరిగిన సాగు విస్తీర్ణమే చెబుతోంది. 2014లో వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే 2018 నుంచి అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. 4.5లక్షల ఎకరాల నుంచి పెరుగుతూ ఏకంగా 2022-23వరకు 6.5లక్షల ఎకరాలకు పంట విస్తీర్ణం చేరింది. అందులోనూ 2014 వానాకాలం సీజన్‌లో మొత్తం 2.7లక్షల ఎకరాల్లో ఆయా పంటలు పండిస్తే పత్తి విస్తీర్ణమే 1.57లక్షల ఎకరాల్లో సాగు అయ్యేది. ఇప్పుడు పుష్కలంగా సాగునీరు అందుబాటులోకి రావడంతో 2022-23 నాటికి పత్తి సాగు విస్తీర్ణం 40వేల ఎకరాలకే పరిమితం అయింది. ఇలా పెద్దఎత్తున వరి సాగు విస్తీర్ణంతోపాటే దిగుబడి అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 2014లో 6లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తే...ఇప్పుడు ఏకంగా 12లక్షల మెట్రిక్‌టన్నులకు చేరడం గమనార్హం.

రైతుబంధు.. రైతుబీమాతో అన్నదాతలకు లబ్ధి...

రైతుబంధు, రైతుబీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం 2018 నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో 2018 లో 1.30లక్షల మందికి రైతుబంధు నిధులు జమ చేయగా వారి సంఖ్య 2022 వానాకాలం నాటికి 1.80లక్షల మందికి చేరింది. మొత్తంగా ప్రతియేటా జిల్లా రైతాంగానికి రూ.174.93కోట్లు రైతుబంధు కింద ప్రతి వానాకాలం, యాసంగి సీజన్ల చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తోంది. రైతుబీమాతోనూ ప్రతియేటా అకాల మరణం పొందే 300మందికిపైగా రైతుల కుటుంబాలకు ప్రభుత్వం బీమాతో అండగా నిలుస్తోంది. ఒక్కో రైతు కుటుంబానికి రూ.5లక్షల చొప్పున బీమాను చెల్లిస్తూ వస్తోంది. ఇలా 2018 నుంచి ఇప్పటివరకు మరణించిన 2377 మంది రైతుల కుటుంబాలకు రూ.118.85కోట్లు రైతుబీమా కింద ఇచ్చి ఆదుకుంది. మొత్తంగా ఈ తొమ్మిదేండ్ల కాలంలో రైతుబీమా, రైతుబంధు పథకాలు సహా సాగురంగానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తేవడంతో పెనుమార్పులే ఏర్పడ్డాయి. ఒకప్పుడు సాగు వద్దని కాడి వదిలేసిన రైతాంగం ఇప్పుడు ఈ రంగంలోనే ఉంటూ ఏటా వరి దిగుబడిలో రాష్ట్రంలోనే టాప్‌లో నిలుస్తోంది.

సాగురంగంలో పెనుమార్పులు

వాసిరెడ్డి శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి



ప్రభుత్వం సాగురంగానికి అవసరమైన నీటి వనరులను సమృద్ధిగా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ రిజర్వాయర్లు, చెరువు లు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. దీంతో అనూహ్యంగా జిల్లాలో వరిసాగు విస్తీర్ణం పెరిగింది. అదేస్థా యిలో దిగుబడులూ వస్తున్నాయి. రైతుబంధు, రైతుబీమా అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తోంది.

2014 నుంచి వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి సాగైన ఆయా పంటల సాగు విస్తీర్ణం మొత్తం వివరాలు

సంవత్సరం	సాగు విస్తీర్ణం
2014-15	401253
2015-16	429548
2016-17	467060
2017-18	436993
2018-19	429463
2019-20	587693
2020-21	655623
2021-22	628120
2022-23	637885

రైతుబీమా పథకం ప్రారంభమైన 2018 నుంచి ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో బాధితకుటుంబాలకు ఇచ్చిన బీమా సొమ్ము వివరాలు

సంవత్సరం	మొత్తం రైతులు	అకాలమరణం చెందినవారు	బీమా పొందిన రైతు కుటుంబాలు	చెల్లించిన మొత్తం (రూ.కోట్లలో)
2018	92355	363	363	18.15
2019	96347	472	472	23.60
2020	104993	736	735	36.75
2021	112633	476	473	23.65
2022	118674	406	334	16.70
మొత్తం			2377	118.85

నీళ్లు, నిధులు, నియామకాల్లో ఘనమైన అభివృద్ధి

- బాదె అంజలీదేవి
- 18వ డివిజన్ కార్పొరేటర్ - రామగుండం మున్సిపల్ కార్పొరేషన్



నవతెలంగాణ- యైటింక్లైన్ కాలనీ:

నీళ్లు, నిధులు నియామ కాల్లో తెలంగాణ ఘనమైన అభివృద్ధిని సాధించింది. వ్యవ సాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ ఘనమైన అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. ఈ రోజు దేశీయ తలసరి ఆదాయం కన్నా రాష్ట్రీయ తలసరి ఆదాయం కన్నా ఎక్కువగా ఉందంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత వల్లే సాధ్యమయింది. అతి తక్కువ కాలంలో రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సాగునీటి రంగంలో నూతన అధ్యాయాన్ని కేసీఆర్ సృష్టించారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన పరిశ్రమల రాకతో ఎంతో మంది యువతకు ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి. రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవు. భారత దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాలకు తెలంగాణ రోల్ మోడల్ అయింది.



రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కావటి రాజు

నవతెలంగాణ-ఓదెల: రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కావటి రాజు అన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేస్తున్న కార్యక్రమాలు, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కావటి రాజు 'నవ తెలంగాణ'తో పంచుకున్న విశేషాలు. యధాథతంగా...

విలేకరి: తెలంగాణ రాష్ట్రం రాక ముందు రైతుల పరిస్థితి ఎలా ఉంది? ప్రస్తుతం రైతుల పరిస్థితి ఎలా ఉంది?

కావటి రాజు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండేది. రబీ సీజన్ వచ్చిందంటే రైతులు విద్యుత్ మోటార్ల వద్ద విద్యుత్తు కోసం రాత్రనక, పగలనక పడిగాపులు కాసి విద్యుత్ షాక్ గురై ఎంతో మంది మతి చెందారు. కానీ సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటలు విద్యుత్‌తో రైతులకు విద్యుత్ కష్టాలు లేకుండా పోయాయి. అదేవిధంగా మందు బస్తాల కొరత విపరీతంగా ఉండేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితిని అధిగమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది.


ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కావటి రాజు

విలేకరి: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఎలాంటి పథకాలను ప్రవేశపెట్టారు?

కావటి రాజు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు రైతుబంధు, రైతు బీమా పథకాలను ఏర్పాటు చేశారు. ఐకేపీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నారు. నీటి ఎద్దడిని ఎదుర్కొనే విధంగా చెరువుల్లో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయడం చేసి, గొలుసు కట్టు చెరువులను ఏర్పాటు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టును ఏర్పాటు చేసి రివర్స్ పంపింగ్ సిస్టం ద్వారా ఎస్సారెస్పీలోకి నీటిని పంపి, కెనాల్ ద్వారా చెరువులను నింపి రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేశారు.

విలేకరి: రైతు సమన్వయ సమితిలను ఎప్పుడు ఏర్పాటు చేశారు. దీని ద్వారా రైతులు ఎలాంటి లబ్ధి పొందుతున్నారు?

కావటి రాజు: రైతు సమన్వయ సమితిలను 2017వ సంవత్సరంలో సెప్టెంబర్ 5న ఏర్పా టు చేశారు. అవి ప్రస్తుతం రైతుబంధు సమితిగా పిలవబడుతున్నాయి. రైతుబంధు సమితిలు ఏర్పడ్డాక రైతులకు అందుబాటులో ఉంటూ పం ట మార్పిడి, విత్తనాల ఎంపిక విషయంలో సల హాలు, సూచనలు అందజేస్తున్నారు.

విలేకరి: దశాబ్ది ఉత్సవాల్లో రైతుబంధు సభ్యులు గా మీరు ఏం చేస్తారు?

కావటి రాజు: శతాబ్ది ఉత్సవాల్లో జూన్ మూడో తేదీన ప్రతి గ్రామంలోని క్లస్టర్ల వారీగా ఆయా గ్రామాల నుండి రైతులను ఎడ్ల బండ్లతో ర్యాలీ చేస్తూ రైతులను అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చేస్తూ ఒక పండుగ వాతావరణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాం. క్లస్టర్ల వారీగా ఉన్న రైతు వేదికల్లో ఒక్కొక్క రైతు వేదిక వద్ద వెయ్యి మంది రైతులను సమావేశపరిచి వారికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించడంతో పాటు సీఎం కేసీఆర్ రైతులకు చేసిన పథకాలు, అభివృద్ధిని రైతుల మాటల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేస్తాం. అనంతరం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని పనులను రైతులకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డికి ఓదెల మండల రైతుల తరఫున కృతజ్ఞతలు.









ఆశీర్వదిస్తే...అభివృద్ధి చేస్తా..

- అధిష్టానం అవకాశం కల్పిస్తే పోటీ చేస్తా
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం
- నిరంతరం పార్టీ పటిష్టతకు కృషి
- 'నవ తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ అవకాశమిస్తే, ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నవ తెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ తెలిపారు.

నవతెలంగాణ:
మీ బాల్యం, విద్యాభ్యాసం, వృత్తి గురించి..

జడ్పీటీసీ:
నేను బొద్దుల లక్ష్మి-నారాయణ దంపతులకు తేదీ 3-6-1979లో ఆరవ సంతానంగా మధ్య తరగతి కుటుంబంలో జన్మించాను. భార్య స్వాతి, కూతురు స్ఫూర్తి, కొడుకు సాయి సూర్య. ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాల తెలుకుంట (మం. జూలపల్లి)లో జరిగింది. ఉన్నత విద్య హైదరాబాద్ ఎస్జీఎమ్ కళాశాలలో డిప్లమా ఆర్కిటెక్ పూర్తి చేశాను. జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ కళాశాల నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పట్టా పొందాను. వృత్తి ఆర్కిటెక్చర్ అండ్ బిల్డర్. విద్యాభ్యాసం నుండి రాజకీయాలపై ఆసక్తి ఉండటం వల్ల రాజకీయాల్లో అడుగు పెట్టాను.

నవతెలంగాణ :
తెలంగాణ ఉద్యమంలో మీ పాత్ర

జడ్పీటీసీ:
2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన అనంతరం రాష్ట్ర సాధన ఆవశ్యకతను గుర్తించి కేసీఆర్ పిలుపు మేరకు వారి వెంట నడిచాను. కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నాను. ఉద్యమ సమయంలో హైదరాబాదులో ఆంధ్ర పాలకుల నుండి ఉద్యమకారులుగా అనేక అవమానాలను ఎదుర్కొన్నాం. కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.

నవతెలంగాణ :
మీ రాజకీయ ప్రస్థానం

జడ్పీటీసీ:
విద్యార్థి దశ నుండి రాజకీయాల పట్ల ఆసక్తి ఉండేది. జీవితంలో స్థిరపడిన తర్వాత 2019 ఎన్నికల్లో కేసీఆర్ ఆశీర్వాదంతో టీఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా జూలపల్లి నుండి పోటీ చేశాను. జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందాను. కేసీఆర్, కేటీఆర్, పార్టీ పెద్దల సహకారంతో మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాను.

నవతెలంగాణ :
ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలపై మీ అభిప్రాయం

జడ్పీటీసీ:
తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బంగారు తెలంగాణలో భాగంగా రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ముఖ్యంగా రైతుల కోసం పంట పెట్టుబడికి సాయంగా రైతుబంధు, రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రైతు బీమా, రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్, నిరుపేద ఆడబిడ్డ పెళ్లీలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఒక లక్ష పదహారు రూపాయలు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, నేత కార్మికులకు, గీత కార్మికులకు రూ.2016 లు, వికలాంగులకు రూ.3016 ల చొప్పున ప్రతి నెలా ఆసరా పెన్షన్లను అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పుట్టిన బిడ్డలకు కేసీఆర్ కిట్ తో పాటు ఆడ శిశవు జన్మిస్తే రూ.13000లు, మగ శిశవు జన్మిస్తే రూ.12 వేలు అందిస్తున్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలను కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. కంటి వెలుగు ద్వారా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తూ ప్రత్యేక ఉచిత క్యాంపు నిర్వహిస్తూ అవసరమైన వారికి ఉచిత కళ్ళజోళ్లు, మందులు అందించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు. పల్లె ప్రగతి ద్వారా రాష్ట్రంలోని పల్లెలు స్వచ్ఛంగా, పరిశుభ్రమైన పల్లెలుగా తీర్చిదిద్దడం ద్వారా దేశంలోనే మొదటి స్థానంలో జాతీయ అవార్డులను స్వంతం చేసుకున్నాం. హరితహారం ద్వారా పెద్ద సంఖ్యలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టాం. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు, ట్రాలీల పంపిణీ, దళితులను ధనవంతులుగా చేయడానికి దళిత బంధు ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం, పుట్టిన ప్రతి చిన్న బిడ్డ నుండి వృద్ధుల వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుంది. కేసీఆర్ సంక్షేమ పథకాల ద్వారా దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారు.

నవతెలంగాణ :
పద్మశాలిలకు ప్రభుత్వ సహకారం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు

జడ్పీటీసీ:
తెలంగాణ ప్రభుత్వం నేత కార్మికులకు నూలు, రంగుల మీద సబ్సిడీ త్రిఫ్ట్ పథకం, మరమగ్గాల ఆధునీకరణ, వర్కర్ టు ఓనర్, నేతన్న బీమా పథకం ద్వారా అనుకోని పరిస్థితుల్లో నేత కార్మికుడు మరణిస్తే రైతు బీమా లాగే ఐదు లక్షల బీమా సొమ్ము వారం రోజుల లోపుల ఆ కుటుంబానికి చేరేలా ఏర్పాటు చేశారు. బతుకమ్మ పండుగకు ప్రతి సంవత్సరం ఒక కోటి 20 లక్షల బతుకమ్మ చీరలు నేత కార్మికుల ద్వారా తయారు చేయించి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ భవనం కోసం కోకాపేటలో 150 కోట్ల విలువ చేసే రెండున్నర ఎకరాల స్థలంలో 5 కోట్ల రూపాయలతో పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన కేసీఆర్ కి కృతజ్ఞతలు. పద్మశాలీల ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు నా వంతు కృషి చేస్తున్నాను.

నవతెలంగాణ :
కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏవిధంగా ఉండబోతున్నాయి.

జడ్పీటీసీ:
కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు, క్రీడాకారులకు, యువతకు చేయూతను అందిస్తున్నాం. నిరుపేద యువతుల వివాహానికి ఆర్థిక చేయూత, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ, డిక్షనరీల పంపిణీ, కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, నిరుపేద కుటుంబానికి చెందినవారు, అనాథలు చనిపోతే అంత్యక్రియలకు ఆర్థిక సహకారం, క్రీడాకారులకు క్రీడా సామగ్రి, డ్రెస్ కోడ్, పర్యావరణ పరిరక్షణలో భాగంగా బట్ట





సంచులు పంపిణీ, గౌడ, హమాలీలకు టీ షర్ట్లు పంపిణీ, ఉద్యోగాలకు ప్రయత్నించే వారికి, నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ వంటి సామాజ సేవా కార్యక్రమాలను చేపడుతున్నాం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతాం.

నవతెలంగాణ :
జడ్పీటీసీగా జూలపల్లి మండల అభివృద్ధిలో మీ పాత్ర

జడ్పీటీసీ:
2019లో జూలపల్లి జడ్పీటీసీగా గెలుపొందిన తర్వాత మండల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేశాను. జడ్పీ నిధుల నుండి అంగన్‌వాడీ కేంద్రాల వసతుల కల్పనకు, దశాబ్దాల నుండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వడకాపూర్ నుండి కీచులాటపల్లి దారిలో బ్రిడ్జి నిర్మాణం, దేవాలయాలకు, వైకుంఠధామాలకు, పాఠశాలలకు, నీటి వసతి అవసరమైన చోట బోర్‌వెల్‌ల ఏర్పాటు, కల్వర్టుల నిర్మాణం వంటి వాటి కోసం జడ్పీ నిధులను మంజూరు చేయించాం. రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్, పార్టీ పెద్దల సహకారంతో జూలపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తాను.

నవతెలంగాణ :
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారా?

జడ్పీటీసీ:
టీఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ప్రారంభమైన ప్రస్థానం కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల సహకారంతో 2019లో జూలపల్లి జడ్పీటీసీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందాను. అధిష్టానం ఆదేశిస్తే పార్టీ పెద్దల సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గం అసెంబ్లీ బరిలో బీసీ బిడ్డగా పోటీ చేస్తాను. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. కేసీఆర్, కేటీఆర్ అవకాశమిస్తే ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా.

దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులను గౌరవించాలి

పోస్టల్ ద్వారా సీఎంకు లేఖ


పోస్టల్ ద్వారా సీఎంకు లేక రాసిన ఉద్యమకారులు

నవతెలంగాణ-ఓదెల: మండలంలోని కొలనూరు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు గురువారం పోస్టల్‌లో సీఎం కేసీఆర్‌కు వినతి పత్రం రాసి పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ నాయకునిగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా... ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని, ఇన్ని రోజుల నుంచి మీరు ఉద్యమ కారుల గురించి ఆలోచిస్తున్నారని ఎదురు చూసామని కానీ నేటికీ ఎలాంటి గుర్తింపు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా జూన్ 2న జరిగే దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులను గౌరవించి, ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాలు, ఉద్యమకారుల పెన్షన్, ఉద్యమకారులకు ఆర్థిక తోడ్పాటు కల్పించే విధంగా చూడాలని వినతి పత్రం లో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ నిఖిల్, జంగం కొమురయ్య, దొడ్డి శంకర్, జీగురు రాజేందర్, తొట్ల రాజ కొమురయ్య, సారయ్య, సమ్మయ్య, కష్ణమూర్తి, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పద్య, వచన, కవితల పోటీల్లో పాల్గొనేందుకు జూన్ 6 లోపు పేర్లు నమోదు చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

నవ తెలంగాణ-పెద్దపల్లి: రాష్ట్ర దశాబ్ది వేడుకల సందర్భంగా నిర్వహించే సాహిత్య దినోత్సవంలో పాల్గొనేందుకు ఆసక్తి గల కవులు, కవయిత్రులు జూన్ 6 లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అస్థిత్వము, తెలంగాణ ప్రగతి ప్రతిబింబించేలా పద్య, వచన, కవితల పోటీలు తెలుగు, ఉర్దూ భాషలలో నిర్వహించనున్నట్లు, ఈ పోటీల్లో పాల్గొనడానికి జిల్లాలోని ఆసక్తి గల కవులు, కవయిత్రిలు జూన్ 6 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. తెలుగు భాషలో అయితే జూనియర్ కళాశాల, పెద్దపల్లిలో సునీల్ కుమార్ మొబైల్ నెంబర్: 9849263284 వద్ద, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, పెద్దపల్లిలో, ఉర్దూ భాషలో అయితే జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ ఆఫీసర్, పెద్దపల్లి మొబైల్ నెంబర్ 9440008814 నకు తెలంగాణ అస్తిత్వము, తెలంగాణ ప్రగతి అంశాలపై తమ కవితలు సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. గడువు తరువాత వచ్చే పేర్లు అంగీకరించబడవని, ఈ సదవకాశాన్ని జిల్లాలోని కవులు, కవయిత్రిలు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు గడువు పెంపు

జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగలేశ్వర్

నవతెలంగాణ-పెద్దపల్లి: విద్యార్థిని, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 15 వరకు గడువు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఆపై చదువుతున్న అర్హులైన ఎస్సీ, బీసీ, ఎస్టీ, ఈబీసీ, వికలాంగులు, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోస ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 15 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు.

కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు

నవ తెలంగాణ-పెద్దపల్లి: జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఉదయం 8-58 గంటల నుండి 10-00 గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు, జిల్లా అధికారులు సిబ్బంది అందరితో సహా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

మహంకాళి బీరప్ప కామరాతి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-జూలపల్లి:
మండల కేంద్రంలోని కురు మపల్లిలో గల మహంకాళి బీరప్ప ఆలయంలో విగ్రహ పున: ప్రతిష్ఠాపనా కార్యక మానికి కురుమ కుల సం ఘం సభ్యులతో మహంకా ళి, బీరప్ప, కామరాతి విగ్ర హాలను గురువారం కురుమ కులస్తులు ప్రతిష్ఠాపన చేశారు. ఎండోన్‌మెంట్ నిధుల ద్వారా 38 లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జూలపల్లి మాజీ సర్పంచ్ పోట్టాల మల్లేశం, మాజీ ఎంపీటీసీ స భ్యుడు బొప్పనపల్లి మల్లేశం, వార్డ్ సభ్యులు పెద్ది భరత్, కురుమ సంఘం ప్రెసిడెంట్ కోరె శ్రీనివాస్, చిగుళ్ల బీరయ్య, ఇరుమళ్ల రాములు, ఎల్కపల్లి ఐలయ్య, ఎల్కపల్లి లచ్చయ్య, ఎల్కపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం

టీడీపీ మంథని నియోజకవర్గ ఇంచార్జి మాదాడి శ్రీనివాస్ రెడ్డి


శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మంథని: ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై, రైతులను నిండా ముంచుతోందని తెలుగు దేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి మాదాడి శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండే రాజయ్య అన్నారు. ధాన్యం తూకం విషయంలో జరుగుతున్న మోసాలకు, లారీల కొరతలో జాప్యానికి మంథని నియోజక వర్గంలోని ఐకేపీ సెంటర్లలో, మార్కెట్ కమిటీలలో ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండడంతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జూన్ 2వ తేదీ నుండి 22వరకు జరిగే బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న ప్రేమ తెలంగాణ రాష్ట్ర రైతుల మీద లేదా అని ప్రశ్నించారు.

లైబ్రరీ పుస్తకాల వితరణ



పుస్తకాలను అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ సెక్రటరీ సతీష్ రెడ్డి ఆర్థిక సహాయంతో రూ. 20 వేల విలువ గల లైబ్రరీ పుస్తకాలను ప్రభంధకారిణి సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేల్పురి సంపత్ రావు, సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిణి సభ్యులు ప్రెసిడెంట్ రేకులపల్లి శశాంక, ఉపాధ్యక్షులు తుడుపునూరి వెంకటేశం, సెక్రెటరీ కావేటి రాజగోపాల్, ట్రెజరర్ బొడ్ల మహేష్, హనుమంతరావు, ప్రిన్సిపల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి మే నెలలో 117561.96 మెట్రిక్ టన్నుల యూరియా

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం నుంచి మే నెలలో 117561.96 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగినట్లు సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో తెలంగాణకు 44701.38 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 7975.62 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 22408.47 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 20194.38 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 16641.36 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 5640.75 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని తెలిపారు. సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో 117561.96 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులను ఆయన అభినందించారు. అలాగే మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పండుగలా దశాబ్ది ఉత్సవాలు: ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోదావరిఖని: పండుగలాగా తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డారు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియ పరుస్తూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుతా మని, రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ రామ గుండం దశాబ్ది ప్రగతి యాత్రను 2వ తేది నుండి 22వ తేది వరకు రామగుండం నియోజకవర్గం ఆయా డివిజన్లలో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.

టీఎల్‌పీ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని: తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని గోదావరిఖని మేదర బస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షురాలు పొన్నం రజిత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన తెలంగాణ అమరవీరులకు గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో అమర వీరుల స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించనున్నట్లు తెలిపారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోదావరిఖని: గోదావరిఖని గాంధీనగర్ చెందిన గోపరాజు శ్రీనివాస్ అనే మెకానిక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం ద్విచక్ర వాహన మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ చేసిన రూ.50 వేలతో పాటు తన వంతుగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య సరోజకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం అందజేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-గోదావరిఖని: రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు అంజన్న స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రానికి సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొమ్ము వేణుగోపాల్, దాతు శ్రీనివాస్, శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం బాధ్యులు ఆరె దశరథం, మహేందర్ తదితరులున్నారు.

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పీఓడబ్ల్యూ, సీపీఐఎంఎల్ ప్రజా పంథా వినతి

నవతెలంగాణ-గోదావరిఖని: రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని పీఓడబ్ల్యూ, సీపీఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా నాయకురాలు మార్త రాధ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ వినతి పత్రాన్ని సమర్పించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులివ్వాలని, వంట గ్యాస్ ను సగం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ఆర్జీ 1లో 92 శాతం బొగ్గు ఉత్పత్తి

దశాబ్ది వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తాం

ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని: సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో మే నెలలో 92శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జీఎం చింతల శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో ఆర్జీ 1కు నిర్దేశించిన 3,92,808 టన్నులకు గాను 3,59,596 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిపినట్లు ఆయన వెల్లడించారు. రానున్న రోజుల్లో సమష్టిగా కృషి చేసి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వన్ గ్రూప్ ఏజెంట్ బానోతు సైదులు, డీజీఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మి నారాయణ, ఓసీ 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్ర శేఖర్, డీజీఎం సివిల్ నవీన్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మధన్ మోహన్, ఎజీఎం ఎక్స్ ప్లోరేషన్స్ శివ నారాయణ ఇతర అధికారులున్నారు. అనంతరం ఆర్జీ 1 ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణాపై, ఓవర్ బర్డెన్ తరలింపు, రక్షణ, సివిల్, పర్సనల్ సంబంధించి అధికారులతో జీఎం సమీక్షించారు.

మేరు కుల సంఘ భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-మంథని : మంథని పట్టణ మేరు కుల సంఘ భవనానికి తమ్మ చెరువు కట్ట వీధిలో శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. శుక్రవారం వేద పండితుడు మత్స శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గణ పతి పూజ, పుణ్యవచనం, నవగ్రహాల పూజ, భూమిపూజ కార్యక్రమాన్ని వేదోక్తం గా నిర్వహించారు. పెండ్యాల తిరుమలయ్య మల్లేశ్వరి, గూడూరి రాజేందర్ సూర మ్మ, రాపర్తి సంతోష్ లక్ష్మి, మంతెన శంకరయ్య తార, మాడిశెట్టి సంతోష్ విజయ లక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వికే రవితో పాటు మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయ వంతం చేద్దాం

ఎంపీడీఓ ఇనుముల రమేష్

నవతెలంగాణ-రామగిరి: దశాబ్ది ఉత్సవాలను విజయ వంతం చేద్దామని రామగిరి ఎంపీడీఓ ఇనుముల రమేష్ అన్నారు. గురువారం రామగిరి మండలం లోని రత్నాపూర్ గ్రామ రైతు వేదికను ఆయన పరిశీలించారు. శనివారం రత్నాపూర్, కల్వచెర్ల, పన్నూర్, లొంక కేసారం రైతులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులతో సహ పంక్తి భోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్, వ్యవసాయ అధికారి భూక్య మోహన్, సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, ఏఈఓ గుడికందుల అరవింద్, వేల్పుల నవీన్, సెక్రటరీ పెండ్లి రమ్య, వార్డ్ మెంబర్లు కొవ్వూరి సురేష్, తన్నీరు ప్రదీప్, బెజ్జల రాములు, కెక్కర్ల మోహన్, గెల్లు శేఖర్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో కూలీ పని చేసే నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య రాజకుమారి దంపతులు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారు. వారి కూతురు మాలకి బెల్లంపల్లికి చెందిన రాజయ్యతో వివాహం ఈ నెల 8న నిశ్చయించారు. వారి పరిస్థితి బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా కార్యవర్గ సభ్యురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్‌కు వివరించగా, పెళ్లి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పద్మకు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

- యువకుడికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కథలాపూర్

మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో సిరికొండ గ్రామానికి చెందిన యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. సిరికొండ గ్రామానికి చెందిన పాలేపు నరేష్ పనిలో భాగంగా దుంపేటలో పెయింటింగ్ పనులు చేస్తూ మధ్యాహ్న భోజనం కోసం సిరికొండ గ్రామానికి వెళుతుండగా వేములవాడ డిపోకు చెందిన బస్సు కథలాపూర్ మండల కేంద్రం పరిధిలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద బైక్‌ను ఢీకొట్టింది. దీంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్



సహాయం చేస్తున్న పెద్దమనుషులు

మండలంలోని కొత్త దామ రాజుపల్లి గ్రామానికి చెందిన పేదింటి అమ్మాయి ఇల్లెందుల రాజేశ్వరి వివాహానికి రూ.10116 శుక్రవారం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి సహాయ సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి సభ్యులు ఏలేటి లింగారెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మామిడాల రాకేష్, కచర్ల రాజేందర్‌లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రాగిజావ పంపిణీ

నవతెలంగాణ-మల్లాపూర్



అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, పారిశుధ్య కార్మికులకు రాగిజావను గురు వారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ తెలంగాణ రీజినల్ హెడ్ శ్రీకాం త్, జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, ఎంపీవో జగదీష్, ఎస్ఎంసి చైర్మన్ ఎదులపురం శంకర్, ఈవో భూమేశ్వర్, కారోబర్ ముద్దం శ్రవణ్, జటోత్ రాజేష్ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్



గ్రామస్తులకు అందజేస్తున్న కార్తికేయ

మండలంలోని పాత దామరాజుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన బిజెపి నియోజకవర్గ నాయకులు పూదరి విజయశాంతి కార్తికేయ రూ. 5వేల' విరాళం గురువారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో వడ్డెర కాలనీలో సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు బిజెపి పార్టీలో చేరారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మంథని



మాట్లాడుతున్న మహిళ నాయకురాలు

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమ కారుల మహిళా ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. మంథని పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమకారుల విషయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని, వారికి అన్ని వర్గాలలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాళ్లు కటకం వనజ రాణి, లలిత ఠాగూర్, ముస్కు ఈశ్వరమ్మ సునీతరెడ్డి పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల ఏరాట్లను పరిశీలించిన కౌన్సిలర్

నవతెలంగాణ-చొప్పదండి



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ అధికారులు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీలోని రైతు వేదికలో ఏర్పాట్లను ఆరో వార్డు కౌన్సిలర్, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగారాజు, ఆర్ఐ అరున్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య జోష్టాలు పరిశీలించారు.

తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

నవతెలంగాణ-ఓదెల

ఓదెల మండలంలోని కొలనుర్ రైల్వే గేట్ సమీపంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలంగాణ అమరవీరులకు కొవ్వత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది విద్యార్థుల, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. వారి త్యాగాలు మరువలేనివని, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం అమరవీరుల ఆత్మ బలిదానాలు, ఉద్యమకారుల త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాజిరెడ్డి,జంగం కొమరయ్య భగవాన్‌రెడ్డి, కర్క మోహన్‌రెడ్డి, జీగురు రాజేందర్, చంద్రయ్య, సారయ్య, కుమారు, లక్ష్మారెడ్డి, కనకయ్య ,సదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కృతజ్ఞతలు

నవతెలంగాణ-రామగిరి

సీఎం కేసీఆర్‌కు తెలంగాణ బ్రహ్మణ సేవ సంఘం సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించడం, ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచి, ఈ భృతిని పొందే అర్హత వయసును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గిస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల బ్రహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మెన్ రమణాచారికి, సముద్రాల వేణుగోపాలాచార్యకి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెన్నంపల్లి జగన్మోహన్, గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతికు కృతజ్ఞతలు తెలిపినట్టు సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టరేట్ గ్రహిత డాక్టర్ సముద్రాల విజయసారథి పేర్కొన్నారు.

ఓటర్ జాబితా సవరణకు పార్టీలు సహకరించాలి

- పెద్దపల్లి కలెక్టర్ సంగీత సత్యనారాయణ
- 2023 అక్టోబర్1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి
- జూన్ 23 వరకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి సర్వే
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



మాట్లాడుతున్న కలెక్టర్ సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దపల్లి

జిల్లాలో రెండో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని పెద్దపల్లి కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ చేపట్టిందని, 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి నూతన ఓటర్ల నమోదు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు తొలగింపు కార్యక్రమం చేపట్టారని, జూన్ 23 వరకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సవరణలు చేస్తారని తెలిపారు. జూన్ 24 నుంచి జూలై 24 వరకు 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉండే విధంగా క్రమబద్ధీకరణ చేస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలవుతుందని, ఆగస్టు 2 నుంచి ఆగస్టు 31 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, నూతన ఓటరు దరఖాస్తులను స్వీకరిస్తామని, 2 శని, ఆదివారాలు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సెప్టెంబర్ 22 లోపు పరిష్కరించి, అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టామని, పక్కా ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలన్నారు. జూన్ 12 నుంచి ఈవీఎం., వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రెండు రోజుల ముందు షెడ్యూల్ ధవీకరించి సమాచారం అందిస్తామని, రాజకీయ పార్టీలు తమ ప్రతినిధులు ఎఫ్.ఎల్.సికి హాజరయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవ్ రావు, ఎన్నికల డి.టి. ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి అచ్చె వేణు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ముత్యంరావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు గోపాల్ యాదవ్, సత్తూరి అనిల్, తెదేపా పార్టీ ప్రతినిధి అక్కపాక తిరుపతి, పాల్గొన్నారు.

రివాల్వర్‌తో తిరుగుతున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-కోరుట్ల



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ భాస్కర్



పట్టుకున్న రివాల్వర్

కోరుట్ల పట్టణంలో రివాల్వర్ లభ్యమైన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జగిత్యాల ఎస్పీ భాస్కర్ వెల్లడించారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన సందరగిరి లక్ష్మి నర్సయ్య (39) అనే వ్యక్తి పండ్ల వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యాపారంలో నష్టం రావడంతో అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచ నకు వచ్చి ముంబైలో నేరచరిత్ర కలిగిన రాజు భాయ్, నారాయణ, రమేష్, పాటిల్, బిట్టు అలియాస్ బంటీలను కలిశాడు. వారి సహాయంతో ఏడునెలల క్రితం రూ.లక్ష రూపాయలకు రివాల్వర్ కొనుగోలు చేసినట్లుగా తెలిపారు. రివాల్వర్‌తో బెదిరిస్తూ సులువుగా డబ్బులు సంపాదించాలని అనుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం అయిలాపూర్ నుండి కోరుట్లకు వస్తుండగా రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులకు చిక్కినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ప్రవీణ్, ఎస్సై చిర్ర సతీష్ సిబ్బంది సత్తయ్య, కేశవ్, సాగర్ , శ్రీనులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడి పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అతనికి సహకరించిన మిగతావారు పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు.

కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలి

పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



రైటప్.తనిఖీ చేస్తున్న పెద్దపల్లి డీసీపీ

ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. రామగుండం పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేసి అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. అలాగే రోజు వారి వాహన తనిఖీలు చేస్తూ, నంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని వాహనాల మీద నిఘా పెట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలపై అఘాత్యాలు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారు. డీసీపీ వెంట రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్‌గౌడ్, ఎస్సై శరణ్య ఉన్నారు.

మే నెలలో 88 శాతం ఉత్పత్తి సాధించిన ఆర్జి-3 ఏరియా

జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-రామగిరి




మాట్లాడుతున్న జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

మే నెలలో రామగుండం ఏరియా 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోకి గనుల ఉత్పత్తి ఉత్పాదకతలను జీఎం ఏపిఏ కె. వెంకటేశ్వర్లు గురువారం జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారవు. ఓసి-1 2.6 లక్షల టన్నుల కు గాను 2.77 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 107 శాతం సాధించిందని, ఓసి-2 1.9 లక్షల టన్నుకు గాను 1.18 ఉత్పత్తి చేసి 62 శాతం సాధించిందని తెలిపారు. అదే విధంగా ఆర్జి-3 ఏరియ 3.94 ఉత్పత్తి చేసి 88 శాతం సాధించిందన్నారు. పీహెచ్‌పీ, రోడ్ ద్వారా బొగ్గురవాణ 6 లక్షల 49 వేల టన్నులు, రామగుండం 3, నుండి 29.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు చేసి మే నెల లక్ష్యంలో 61 శాతం సాధించిందని పేర్కొన్నారు. అలాగే ఆర్జీ-3 ఓఎంఎస్.95 సాధించిందన్నారు. '107 శాతం ఉత్పత్తి చేసిన ఓసీ-1 ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. జూన్ జులైలో 100 శాతం ఉత్పత్తి సాధిస్తామని, స్టీలు బ్రిడ్జ్ శంకుస్థాపన చేశామని, వర్షాకాలంలో కార్మికులు ఎదుర్కొనే ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ జీఎం ఆర్జీ-3 ఎన్.రాధా కృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి ఓసిపి-2 ఎం.నరేందర్, ఎస్ఓటు జీఎం జీ. రఘు పతి, డిజీఎం ఐఈడి కె.చంద్ర శేఖర్, పర్సనల్ డిజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఈ. లక్ష్మి నారాయణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివైపిఎంలుఎం. రవీందర్‌రెడ్డి, కె. మారుతి, కోఆర్డినేటర్ రామ్ శెట్టి లక్ష్మణ పాల్గొన్నారు.

జీఎం దంపతులను ఘనంగా సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-రామగిరి



జీఎంను సన్మానిస్తున్న సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు

ఆర్జీ-3 జీఎం తన్నీరు వెంకటేశ్వర్ రావు-శ్రీదేవిలను బుధవారం రాత్రి సెంటినరి కాలనీలోని వారి నివాసంలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావులు ఘనంగా సన్మానించారు. పదవి విరమణ సందర్భంగా వారిని శాలువలతో సన్మానించి, మెమెంట్ అందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బొడ్డు వినయ్,కాపర్తి వెంకటేష్,కాపర్తి అభిలాశ్ పాల్గొన్నారు.

వాడకాపూర్‌లో పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-జూలపల్లి



పాల్గొన్న యాదవులు

జూలపల్లి మండలంలో వాడకాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బీరన్న పట్నాల సందర్భంగా గొల్లకుర్మలు పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్ల సతీష్, ఉపసర్పంచ్ రేషవేని లక్ష్మి ,రేష వేణి సతీష్, వేల్పుల ఓదెలు, వేల్పుల గట్టయ్య, అట్లా రమేష్, అట్లా మల్లేష్, వేల్పుల రామ్మూర్తి, వేల్పుల లింగయ్య, సతీష్, తువ కనకయ్య పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రామగిరి

రామగిరి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్ కుటుంబాన్ని గురువారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మహిళ మండల అధ్యక్షురాండ్లు భూక్యా ఆశాకుమారి, పప్పు స్వరూప, బుద్దార్తి రాణి, ముల్కల శారదలతో కలిసి పరామర్శించారు. వైస్ ఎంపీపీ శ్రీదేవి భాస్కర్ అత్త మామలు లక్ష్మీబాయి, కొమురయ్యలు ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి వారి స్వగ్రామానికి వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. శ్రీదేవి భాస్కర్ కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపి ధైర్యంగా ఉండాలని కోరారు.

పాఠశాలల వాహనాలు తప్పనిసరిగా ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలి

నవతెలంగాణ-పెద్దపల్లి

జిల్లాలో ఉన్న పాఠశాలలు తమ వాహనాలకు తప్పనిసరిగా ఫిట్ నెస్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ పొందాలని ప్రాంతీయ రవాణా అధికారి పి.రంగారావు తెలిపారు.గురువారం ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయంలో స్కూల్ బస్సు మేనేజ్‌మెంట్‌తో సమావేశం నిర్వహించారు. పాఠశాల పునఃప్రారంభం కాకముందే ఫిట్ నెస్‌పై పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్ పొందాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన పాఠశాల యజ మానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు, పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్టనలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వహకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సారంగాపూర్ మండలంలోని నాగునూరు గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని యాగశాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల జమున శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సురేందర్, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రావు, సర్పంచ్ రమణరావు, దామోదర్‌రావు, మదన్, మహేష్, చిన్నరెడ్డి, రంజిత్, జీవన్,హరీష్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లె గ్రామానికి చెందిన మాచర్ల శాంతమ్మ బుధవారం మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుంటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. అదే గ్రామానికి చెందిన కిషన్ మోర్చా మండల నాయకులు ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి మాతృమూర్తి ఏలేటి లలితమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు కంచర్ల నరేష్, బూత్ అధ్యక్షులు పుట్ట అంజి, కంచర్ల సంతోష్, కస్తూరి శశిధర్, కంచర్ల శివకుమార్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్సీ



అధికారుతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల మండలంలోని మోతే గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం సందర్శించారు. మోతే గ్రామంలో తూకం కానీ ధాన్యం 10 నుంచి 15 వేల పైన ధాన్యం తూకం చేయాల్సి ఉందని, 4000 నుంచి 5000 సంచులు తూకం వేసి ఉండగా లారీలు 5 రోజుల నుండి రావడం లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి రైతులు తీసుకొచ్చారు. మోతే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి లారీల సమస్య పరిష్కరించాలనీ అధికారులను కోరారు. ఆయన వెంట వెంట శ్రీ రాముల గంగాధర్, సంగేపు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి

ఎంపీపీ జాజాల భీమేశ్వరి



మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

నేటి నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతాయని ఎంపీపీ జాజాల భీమేశ్వరి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాట్లాడుతూ.. మొదటి రోజు ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సహకారంతో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 3న జరిగే రైతు దినోత్సవం సందర్భంగా ఇబ్రాహీంపట్నం మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగే సమావేశంలో రైతులతో కలిసి సహ పంక్తి భోజనానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరవుతారని తెలిపారు

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

నిర్మల్ జిల్లా కోర్టు పీపీ గుడ్ల రామకృష్ణ



ప్రారంభిస్తున్న రామకృష్ణ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి పొందుతారని నిర్మల్ జిల్లా కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ అన్నారు. ఇబ్రహింపట్నం మండలంలోని గురువారం వేములకుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ బుడుత సుదర్శన్ ప్రజాపతి కుమ్మర వెల్ఫర్ సొసైటీలో హోటల్ ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీపీ మాట్లాడుతూ.. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మెన్ నాంపల్లి వెంకటాద్రి, ఇజాపు రాజరెడ్డి, రాధరపు దేవదాస్, బండమీది గంగాధర్, రాధరపు ప్రభాకర్, అన్నరపు రాజరెడ్డి, అక్కపెళ్ళీ శ్రీనివాస్, సున్నం రమేష్, పల్లెపు రాజేష్, కారం ఇంద్రయ్య, కుంబల రమేష్, మైలరపు నవిన్,బైన్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఇన్‌చార్జిగా శ్రీనివాస్

నవతెలంగాణ-కోరుట్ల

మండలంలోని అయిలపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్ అయిలపూర్ గ్రామశాఖ ఇన్‌చార్జిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతుల సురేష్ నియమించారు. శుక్రవారం నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం రాజం, లిగంపెల్లి అంజయ్య, బొమ్మెన రాములు , మారంపెల్లి రాములు ,మారంపెల్లి శంకర్, మారంపెల్లి శ్రీన్, కర్రె గంగారాం, మారంపెల్లి రాకేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా పథకాలు, బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

బ్యాంక్ మేనేజర్ భూపేందర్



మాట్లాడుతున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భూపేందర్

నవతెలంగాణ - వీర్నపల్లి

ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలనీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భూపేందర్ తెలిపారు. వీర్నపల్లి మండలంలోని కంచర్ల, బంజేరు, బాబయి చెరువు తండ, భూక్య తండ, బావు సింగ్ తండ, మద్దిమల్ల తండ, మద్ది మల్ల, గర్జనపల్లి గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అధ్వర్యంలో బీమా పథకాలపై ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని ఉన్న హై రిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. పీఎం జీవన్ జ్యోతి పథకం కింద 18నుండి 50సంవత్సరాల వయసు గలిగినవారు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే రూ.2లక్షల ఇన్సూరెన్సు వస్తుందని తెలిపారు. పీఎం సురక్షా బీమా కింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు రూ.20 చెల్లిస్తే ప్రమాద బీమా కింద రూ.2లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందని పథకం వివరాలను వెల్లడించారు. ఈ రెండు పథకాలు ఖాతాదారులకు ఆటో డెబిట్ ద్వారా ప్రియం చెల్లించే అవకాశం ఉందన్నారు. మన బ్యాంకు పరిధిలో ఉన్న మహిళ సంఘాలకు రుణాలు, ఖరీఫ్ పంట రుణాలు ఇస్తున్నాం, ఎస్ హెచ్‌సీ గ్రూపులు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. అలాగే తీసుకున్న పంట రుణాలు ఏడాదిలోపు చెల్లిస్తే పావలా వడ్డీ వర్తిస్తుందన్నారు. తీసుకున్న రుణముకు ఏడాది దాటిపోతే వడ్డీ12.5 నుంచీ 13శాతం పడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు శ్రీనిధి రుణం చెల్లించిన సభ్యులు, లోన్స్ చెల్లించిన సభ్యులూ ప్రతి ఒక్కరూ తప్పకుండా రసీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవి కుమార్ వర్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామ పెద్దలు కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులు భాషల పట్ల పట్టుసాధించాలి



విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న డీఈవో

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : విద్యార్థులు భాషల పట్ల పట్టుసాధించాలని రాజన్న సిరిసిల్లా జిల్లా డీఈవో ఎ.రమేశ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన టీచింగ్ సోల్యూషన్స్ సంస్థ వేసవి సెలవుల్లో విజ్ఞాన వర్ధిని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపట్ల అవగాహన, లర్నింగ్ నైపుణ్యాలపై నెల రోజుల శిక్షణ కార్యాక్రమం నిర్వహించింది. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలను డీఈఓ రమేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భాషలపై పట్టు సాధించాలన్నారు. రానున్న విద్యాభ్యాసంలో ఈ శిక్షణ ఏంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన వర్ధిని ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మందాడి భాస్కర్ రెడ్డి, టీచింగ్ సోల్యూషన్స్ సంస్థ వ్యవస్థాపకుడు, వేసవి క్యాంపు నిర్వాహకుడు జెఎస్.అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలి..

తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్



నవతెలంగాణ - ఇల్లంతకుంట

తెలంగాణ రాష్ట్ర సాధనోధ్యమంలో క్రియాశీలపాత్ర పోషించిన దళితులను టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే విస్మరించిందని దళిత సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాకేష్ విమర్శించారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పిన పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధికారంలోకి రాగానే దళితులను మోసంచేసి తానే ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకొని మోసం చేస్తున్నారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉపఎన్నికల ముందు ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం పేరిట రూ.10లక్షలు ఇస్తానని హామీఇచ్చి కేవలం హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత కుటుంబాలకు ఎలక్షన్‌కు ముందు ఓట్ల కోసం దళిత బంధు అమలుచేసి అక్కడక్కడా నామమాత్రంగా పంపిణీ చేసి మళ్ళీ మోసం చేశారన్నారు. దళిత ఎమ్మెల్యేలు ఎస్సీ రిజర్వేషన్‌లో పదవులు పొందుతూ కోట్ల రూపాయలు, ఆస్తులు, భూములు అక్రమంగా సంపాదించుకొని రాజభోగాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో వివక్షకు గురవుతున్న దళిత ప్రజలు అధికారపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలని కోరారు. ఇక ముందు మోసపోకుండా తగిన గుణపాఠం చెప్పడానికి దళిత మేధావులను, నాయకులను, అంబేద్కర్ వారసులను ఏకం చేసి దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.

బడి బాటను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : ఈనెల 3నుండి జరుగు బడి బాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కావలి అశోక్ కుమార్, కటకం రమేష్‌లు సూచించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన టిఆర్ టిఎఫ్ జిల్లా శాఖ సమావేశంలో వారు మాట్లాడారు. బడి బాటలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాని సూచించారు. సెలవు నిబంధనలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వర్తింపు చేసినట్లుగా, ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది కానీ దాని కనుగుణంగా ఉపాధ్యాయులు లేరన్నారు. కనీసం విద్యా వాలంటీర్లను కూడా గత సంవత్సరం నియమించలేదని, ఈసారి కచ్చితంగా పాఠశాలల ప్రారంభంలోపే విద్యా వాలంటీర్లను, స్కవెంజర్లను నియమించాలని, ఉపాధ్యాయ నియామక ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బోయన్న గారి నారాయణ, ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నందికొండ విద్యాసాగర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం రవికుమార్, మధు చంద్ర, సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్, నాయకులు మహేశుని లక్ష్మీనారాయణ, సుల్తాన్ రాజు, గుగులోతు రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ - గంగాధర : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ కింద లక్ష రూపాయల ఎల్వోసీని ఎమ్మెల్యే గురువారం అందజేశారు.

మత్తులో యువకుడు..

ప్రకటనలన్ని వట్టియేనా అధికారులూ



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల నడి ఒడ్డున ఉన్న మున్సిపల్ కార్యాలయం ఎదుట ఓ యువకుడు మైమరచి మత్తులో నిద్రపోతున్నాడు. ఇటు గంజాయిపై పట్టిష్టమైన నిఘా ఏర్పాటు చేశామంటున్న పోలీస్‌లు, అటు నిబంధనల ప్రకారమే మేం మద్యం దుకాణాలు, పర్మిట్ రూం, కల్లు దుకాణాలు తెరుస్తున్నామంటున్న మద్యం వ్యాపారులు అన్ని కట్టుదిట్టంగా నిబంధనల ప్రకారం జరుగుతున్నప్పుడు ఉదయం 10 పది గంటలకే ఇలా యువత మత్తులో ఏలా తెలుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గుండారం రైతు సంఘ నాయకులకు సన్మానం



రైతు సంఘ నాయకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం రైతు సంఘ కార్యవర్గాన్ని గుండారం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం సన్మానించారు. అనేక కష్ట నష్టాల మధ్య అందరికంటే ముందే వడ్లు రైస్ మిల్‌కు చేరేవిధంగా కష్ట పడ్డ హమాలీ సంఘం అధ్యక్షులు అల్లె నర్సయ్య, కో ఆపరేటివ్ సొసైటి డైరెక్టర్ రానవేని లక్ష్మణ్, సహా ఉద్యోగి నమిలికొండ నవీన్‌లతో పాటు నూతనంగా ఎంపికైన రైతు సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. రైతు సంఘం అధ్యక్షులు గుంటి పర్శరాములు, ఉపసర్పంచ్ సిద్దాల బాలయ్య, ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు జజ్జరి బాలనర్సులను శాలువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు న్యాలపల్లి శ్రీనివాస్ చారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బానోత్ రాజునాయక్, ఉపాధ్యక్షులు సుడిది రాజేందర్, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు ముడవత్ తిరుపతి, భూక్య శ్రీను రాథోడ్, జజ్జరి నర్సయ్య, మల్లేశం, రమేష్, బాలయ్య, శ్రీను, ఎల్లంలు పాల్గొన్నారు.

బడిబాట సన్నాహక సమావేశం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడి బాట సన్నా హక సమావేశం జరిగింది. గ్రామ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, గ్రామ విద్యాకమిటీ చైర్‌పర్సన్‌లు గ్రామ విద్యా రిజిష్టర్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరు బడిలో చేరేటట్లు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారి పిల్లలను వయస్సుకు తగిన తరగతిలో చేర్చుకోవాలని తెలిపారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని సూచించారు. బడిబాటను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దబ్బెడ హన్మాండ్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుబేర స్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, ఉదయలక్ష్మి, అరుంధతి, పాముల అంజనేయులు, ఈవో పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

బీసీ సంక్షేమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అనంతరం సాయిబాబా ఆలయంలో పర్శ హన్మాండ్లు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట మండలశాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా పర్శ హన్మాండ్లు బిసి ఉద్యమమే ఊపరిగా పనిచేస్తూ బిసిల అభ్యున్నతికై కృషి చేస్తున్నారన్నారు. బిసిల హక్కుల సాధన కొరకు జరిగిన ఉద్యమంలో భాగంగా రెండుసార్లు జైలుకు వెళ్లిన చరిత్ర పర్శ హన్మాండ్లదేనన్నారు. బిసిల కొరకు పర్శ హన్మాండ్లు చేసిన త్యాగాలు బిసిలు ఎన్నటికి మర్చిపోరన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిసి స్టడి సర్కిల్ ఏర్పడడానికి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మహత్మ జ్యోతిబాపులే బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సిరిసిల్ల సత్యం, కంచర్ల నర్సింలు, దీటి బాలయ్య, పోలేపల్లి శ్రీనివాస్, ఆకారం రాజు, గుర్రం రాములు పాల్గొన్నారు.

దశాబ్ది సంబురాలు ఘనంగా నిర్వహించాలి

ఎస్సై జున్ను ఆరోగ్యం



నవతెలంగాణ - సైదాపూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహిస్తామని సైదాపూర్ ఎస్ఐ జున్ను ఆరోగ్యం తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. కరీంనగర్ పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాలతో ఈ నెల 4న తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందించిన సేవలపై వివరించాలని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది ఏండ్లుగా తెలంగాణ పోలీస్ శాఖ సాధించిన విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా రూపొందించిన ప్రణాళికను ఆయన నివేదించారు. సైదాపూర్ మండలంలో జరిగిన అనేక అభివద్ధి పనులుతోపాటు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కొమురయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఊర పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ పూదరి హన్మండ్లుగౌడ్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కోల రమేష్, ఎంపీటీసీ వంచ మహెందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాడ్గుల రత్నాకర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ ఎడ్మ జగన్‌మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు పొన్నం కనుకయ్య, వేముల శంకరయ్య, గాండ్ల తిరుపతి, ఆలయ కమిటీ సభ్యుడు ర్యాకం వెంకటేశం, నాయకుడు అమిరిశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ కేకే మహేందర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటమాడు తున్నదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చి లీకేజీలు చేస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నదన్నారు. పోలీసుల భర్తీ తప్ప మిగతా ఉద్యోగాలు ఎక్కడా భర్తీ చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని సీఎం మాట తప్పాడన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు తమ న్యాయపరమైన హక్కుల కోసం పోరాడితే ఉద్యోగాలు తొలిగిస్తామని బెదిరింపులకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఒకవైపు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు వడ్లను రైస్ మిల్లులకు తరలించడం ప్రభుత్వంతో కావడం లేదన్నారు. రైతులు ఒకవైపు బాధతో ఉంటే వారిని సంబరాలు చేసుకోమనడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫి మాట తప్పకుండా కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మాదిరిగా ఇక్కడ కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రాజునాయక్, నాయకులు మాజీ ఎంపిటిసి కొత్తపల్లి దేవయ్య, బాలు యాదవ్, ఎల్లాగౌడ్, ఎండి హిమాం, రమేష్, సాయి, చెన్ని బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నర్సింగాపూర్

మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, సర్పంచ్

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని మారుమూల చిన్న గ్రామమైన నర్సింగాపూర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే నర్సింగాపూర్ గ్రామాన్ని సందర్శించారు. సర్పంచ్ తోట మమతమధు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను చూసి అభినందించి శాలువాతో సన్మానించారు. అలాగే సుమారు రూ.50 లక్షల నిధులతో గ్రామపంచాయితీ కార్యాలయం నూతన భవనం, సీసీ రోడ్లు, మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని అన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలంపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట మమతమధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, పోలంపల్లి సర్పంచ్ బొజ్జ తిరుపతి, మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ఎలుక ఆంజనేయులు, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఖమ్మం కృష్ణ, నాయకుడు బండారి కుమారస్వామి, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఏట సురేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజకు అందుబాటులో పోలీసు సేవలు

ఏసీపీ కోట్ల వెంకటరెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏసీపీ కోట్ల వెంకటరెడ్డి

నవతెలంగాణ - హుజురాబాద్ : తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తెలంగాణ పోలీసులు సాంకేతికను చేరువ చేసుకొని ప్రజా సేవలో మరింత అందుబాటులో ఉంటున్నారని హుజురాబాద్ ఏసీపీ కోట్ల వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఆయన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు పద్ధతిని ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో జాతీయ పతాకావిష్కరణ చేయాలని, జూన్ 4న హుజురాబాద్ నియోజకవర్గంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 22న అమరవీరుల దినోత్సవ సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఉత్తమ సేవలందించిన ఐదుగురు పోలీసులకు ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. జూన్ 8న చెరువుల దినోత్సవం సందర్భంగా బందోబస్తు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్. ఎస్ఐ ఆసిఫ్, ఏఎస్ఐ బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీరన్న స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న స్వామి ఉత్సవాలు, దేవాలయ అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు రూ.51,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నానని చెప్పారు. తమనవేణి చంద్రయ్య యాదవ్, తమ్మనవేని కనకయ్య యాదవ్, బైకనీ కనకయ్యయాదవ్, కొండల్ యాదవ్, తమ్మనవేణి రాజుయాదవ్, సంపత్‌యాదవ్, తమ్మనవేని గట్టయ్య యాదవ్, కాల్వ నర్సయ్యయాదవ్, దాడి మొండి యాదవ్, తమ్మనవేణి మల్లేష్ యాదవ్, ఐలయ్య, శీనన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పనులు పరిశీలన



నవతెలంగాణ - చొప్పదండి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ పనులను గురువారం కౌన్సిలర్, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ వడ్లూరి గంగరాజు, ఆర్ఐ అరుణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య జ్యోస్నా పరిశీలించారు. రైతు వేదిక అలంకరణ పనులను చొప్పదండి పట్టణంలో 6వ వార్డులో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

బీసీ సంఘం నేత హన్మండ్లు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలో మా వృద్ధ ఆశ్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర నేత పర్శ హన్మండ్లు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మా వృద్ధాశ్రమంలో కేకు కోసి అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పాకెట్లు పంపిణీ చేశారు. మండలశాఖ అధ్యక్షుడు శ్రీగాద గణేష్ మాట్లాడుతూ బీసీల హక్కుల కొరకు పోరాడుతూ వారి అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్నారని, బీసీలకు ఆపద వచ్చిన తక్షణమే స్పందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఇప్పకాయల ఆగయ్య ,లక్కంపల్లి నందు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, బోనాలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం పంతులు, ఎంపిపి కరుణ, సర్పంచ్ శెట్టి మహేశ్వరీ రవి, ఎంపిటీసి రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, కొత్త పల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ గాండ్ల రాజాం,నాయకులు భూ0పల్లి హన్మండ్లు,రాజారాం ,నర్మాల సర్పంచ్ రాజు, జక్కుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ జాతరలో ఎమ్మెల్యే



ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని కంది కట్కూరు గ్రామంలో గురువారం జరిగిన రేణుకా ఎల్లమ్మ జాతరలో స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. మొదటి సంవత్సరం పూర్తై సందర్భంగా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వేణు, ఎంపీపీ ఊట్కూరు రమణారెడ్డి, సర్పంచ్ అమర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవికాల వాలీబాల్ శిక్షణ శిబిరం



వాలీబాల్ క్రీడాకారులతో జడ్పీటీసీ, సర్పంచ్

నవతెలంగాణ - రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవికాల వాలీబాల్ శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసినట్లుగా వాలీబాల్ కోచ్ సుంచు అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ గట్ల మినయ్యసర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్,ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వేసవికాలం విద్యార్థులు, క్రీడాకారుల కు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుడ్యాన్ని పెంచుకునేందుకు శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడిందని ఈ శిబిరాన్ని ఉపయోగించుకున్నందుకు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అలాగే యువత ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల పట్ల మరింత ఉత్సాహాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచే రాజేశం,దయ్యాల ఉదయ్,గాండ్ల తిరుపతి,క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జెడ్పీటీసీ గట్ల మినయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకు కోవడానికి అప్పు చేసి వైద్యం చేయించుకునే నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. చెక్కుల మంజూరికి సహకరించిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి,కేసిరెడ్డి నర్సారెడ్డి,ఆలయ చేర్మెన్ కొమిరె శంకర్,నాయకులు మంచే రాజేశం,చెప్యాల గణేష్,దయ్యాల నారాయణ,పుదారి శ్రీనివాస్, సింగారపు గంగారెడ్డి,కాదాసు లక్ష్మణ్,రాగుట్ల నరేష్,పాల నర్సయ్య,ఎండి బాబా,తదితరులు పాల్గొన్నారు

'ఓటర్ నమోదు'నను వినియోగించుకోండి

చొప్పదండి 2వ వార్డ్ కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్



నవతెలంగాణ - చొప్పదండి : ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని చొప్పదండి 2వవార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్ కోరారు. వార్డులో గురువారం కౌన్సిలర్ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతి యువకులు నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అర్హులని, వారు తమ సమీపంలో ఉన్న అంగన్వాడీసెంటర్లలో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.

దశాబ్ది ఉత్సవాల్లో జిల్లాలో ముందుంచాలి

ఎంపీపీ లింగాల మల్లారెడ్డి



నవతెలంగాణ - గన్నేరువరం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో జిల్లాలో మండలాన్ని ముందుంచాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డితో కలిసి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో సర్పంచులు, ఎంపిటిసిలు బాధ్యతతో పనిచేయాలన్నారు. దశాబ్ది ఉత్సవాలను ప్రతి అంశంలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆవునూరు స్వాతి, తహసీల్దార్ అనంతరెడ్డి, ఇరిగేషన్ డీఈ, ఎంపీఓ నరసింహారెడ్డి, మండల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.